సంపూర్ణ ఆరోగ్యం పొందండి

నరముల బలహీనతకు ప్రత్యేక గుప్త వ్యాధులకు చికిత్స చేయబడును. పెండ్లి ముందు— పెండ్లి తర్వాత సంప్రదించండి డా. రాయ్, గుప్త రోగముల నివారణ నిపుణులు, గాంధి నగరం, విజయవాడ— 3. ఫోన్ : 74658

సంప్రతించు వేళలు : ఉ. 8 నుంచి రాత్రి 9.30 వరకు (ఆదివారముకూడా ఆసువత్రి పనిచేయును)

ఉదయం ... 304385

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
బుధవారం
19-6-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 78
పుటలు : 4
వెల : 18 పైసలు



గోదావరిబరాజ్ ఖర్చులో 60శాతం ప్రపంచ బ్యాంకుసహాయం: '78నాటికి నిర్మాణం పూర్తి

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, జూన్ 18 : ప్రపంచ బ్యాంకునుంచి గోదావరిబరాజ్‌కోసం సహాయం పొందే విషయమై ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల మధ్య నిన్నటి నుండి రెండు రోజుల చర్చలు ముగిసాయి.

శ్రీ జి. వై. వెబర్ నాయకత్వాన ఇక్కడికి వచ్చిన ఆరుగురు సభ్యుల ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం గోదావరి బరాజును సందర్శించడం కూడా జరిగింది.

ఈ బృందంతో ప్రాథమిక చర్చలు జరిపిన రాష్ట్ర మధ్యంతరపు నీటిపారుదల శాఖామంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు నేటి మధ్యాహ్నం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, రు. 45 కోట్లువరకు ఖర్చు అయ్యే ఈ బరాజ్ నిర్మాణ వ్యయంలో 50 నుంచి 60 శాతంవరకు ప్రపంచ బ్యాంకునుంచి సహాయం అందజేయడానికి బ్యాంకు ప్రతినిధులు సుముఖతను తెలిపారని చెప్పారు.

ప్రపంచ బ్యాంకు బృందం రాష్ట్ర ఇంజినీర్లు రూపొందించిన కొత్త బరాజ్ డిజైన్‌ను ఆమోదించారనీ, రామి, ధవళేశ్వరం, పుట్టిశ్వరం, పుద్దూరు ఆనకట్టలు నాలుగింటిని నాలుగు భాగాలుగా అన్నీ కలిపి 1978కి పూర్తయ్యేటట్లుగా అమలు చేయమని వారు సలహా ఇచ్చారని మంత్రి చెప్పారు. క్రెస్ట్‌గేట్లతో సహా ఈ కార్యక్రమం 1978 లోగా పూర్తి కావాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా గట్టిగా అభిప్రాయపడులోందని మంత్రి తెలియజేశారు. ఇప్పటివరకు రు. 2 కోట్లు పైగా ఖర్చు అయింది. ఈ సంవత్సరానికి రు. 280 లక్షలు కేటాయించడం జరిగింది.

ప్రపంచ బ్యాంకు బృందం నేడు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుతో కూడా చర్చలు జరిపింది. ఈ బృందం రెండు రోజులలో ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతోనూ చర్చలు కొనసాగిస్తారు.

కొత్తబరాజ్‌నిర్మాణంవల్ల ప్రస్తుతం ఉన్న పరిస్థితుల పరిశీలన ఆయకట్టు మరొక నవీన రూపానికి పైగా మారుతుందని మంత్రి నిర్ణయిస్తారని అన్నారు.

ఈ నెల 21 న రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదన

ఆగస్టు 17 వరకు శాసనసభ సమావేశాలు కొనసాగింపు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్ జూన్ 18 : జూన్ 20వ తేదీనుంచి ప్రారంభమవుతున్న రాష్ట్ర గోనెస సభ సమావేశాలు ఆగస్టు 17వ తేదీ వరకు కొనసాగుతాయి. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి సాయంత్రం ఇక్కడ రాష్ట్రమంత్రివర్గ సమావేశానంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జూలై 20 వరకు బడ్జెట్‌పై చర్చలు జరుగుతాయని మంత్రి నిర్ణయించారు. ఈ సమావేశాలలో రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలు ఈ నెల 21 న తేదీన ఢిల్లీలో చర్చలు కొనసాగిస్తారు.

కొత్తబరాజ్‌నిర్మాణంవల్ల ప్రస్తుతం ఉన్న పరిస్థితుల పరిశీలన ఆయకట్టు మరొక నవీన రూపానికి పైగా మారుతుందని మంత్రి నిర్ణయిస్తారని అన్నారు.

ఇండిపెండెంట్లుగా పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థులకు తాఖీదు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జూన్ 18 : రాష్ట్ర శాసన సభ నియోజకవర్గాల నుంచి శాసన మండలికి జరిగే ఎన్నికలలో పోటీకి ఇండిపెండెంట్లుగా అభ్యర్థి పత్రాలు దాఖలు చేసిన కాంగ్రెసువాదులందరినీ ఉపసంహరించుకోమని తాఖీదులు జారీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇక్కడ పత్రికా ప్రతినిధులతో అన్నారు. 10వ సా నానికి ఇండిపెండెంటుపోరినయినా బలపరిస్తారా అని అడుగగా "బలపరచ ఎచ్చు"అని మాత్రం క్లుప్తంగా సమాధాన మిచ్చారు.

సేఠ్ గోవిందదాస్ మృతి

బొంబాయి, జూన్ 18: ప్రముఖ పార్లమెంటేరియన్, హిందీభాషా ప్రచారకుడు అయిన సేఠ్ గోవిందదాస్ ఈ ఉదయం 8.50 గంటలకు కాలధర్మం చెందారు.

ఆయన వయస్సు 77 సంవత్సరాలు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గంలో ఉప మంత్రిగా ఉన్న శ్రీ వస్‌మోహన్‌దాస్ శ్రీ గోవిందదాస్ పెద్ద కుమారుడు. తమ తండ్రి గారికి నిన్న రాత్రినుంచి స్పృహ లేదనీ నేటి ఉదయం చనిపోయారనీ ఆయన చెప్పారు.

శ్రీ గోవిందదాస్ ఇక్కడ ఆస్పత్రిలో మరణించారు. తుది ఘడియలలో పెద్ద కుమారుడు శ్రీ మోహన్‌దాస్, భార్య, తదితర బంధువులు శ్రీ గోవిందదాస్ ప్రక్కన ఉన్నారు.

శ్రీ గోవిందదాస్‌కు ఇద్దరు కుమార్తెలు కూడా ఉన్నారు. ఆయన రెండవ కుమారుడు శ్రీ జగన్మోహన్‌దాస్ కూడా ఒకప్పుడు మధ్యప్రదేశ్ మంత్రివర్గంలో ఉన్నారు. అయితే ఆయన గుండెజబ్బుతో 1969 జూలై 16వ తేదీన మరణించారు.

శ్రీ గోవిందదాస్ భౌతిక కాయాన్ని భోపాల్‌కు తరలించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం తమ విమానాన్ని లభింపజేసిందని ఆయన కార్యదర్శి శ్రీ బి. పి. శ్రీవాస్తవ చెప్పారు.

సేఠ్ గోవిందదాస్ తొంటె ఎముక విరుగగా మే 29 న తేదీన ఆయనకు శస్త్రచికిత్స జరిగింది. దరిమిలా ఆయన బాగానే కోలుకుంటున్నారు. నిన్న రాత్రి ఆయన పూపిరితిత్తులలో న్యూమోనియా లక్షణాలు కనిపించాయి.

భారత ప్రధాని షేక్ ముజిబ్!

షిమోగా, జూన్ 18: ఉపాధ్యాయ ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టిన వారు యిటీవల యిక్కడ జరిగిన ఇంటర్వ్యూలో భారత చరిత్ర పై ప్రశ్నలకు ఆశ్చర్య కరమైన సమాధానాలు చెప్పారు. వారందరూ ఎస్.ఎస్.ఎల్.సి. పాసైనవారు.

డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ అంతే మైసూరు సంస్థానం దివాన్! రాష్ట్ర ఆహార మంత్రి కూడా. మోతీలాల్ నెహ్రూ మైసూరు ప్రధానమంత్రిగా పని చేశారు. వి. వి. గిరి భారత ప్రధాని. షేక్ ముజిబుర్ రహమాన్ మూడేళ్ల క్రిందట భారత ప్రధానిగా పని చేశారట.

భారత్‌కు 1958 లో స్వాతంత్ర్యం వచ్చిందని వారిలో బకరు చెప్పారు.

విద్యాశాఖ డైరెక్టర్ ఈ ఇంటర్వ్యూ నిర్వహించారు.

—:o:—

నిక్సన్ మాజీ సాంత లాయరుకు జైలుశిక్ష

వాషింగ్టన్, జూన్ 18 : అధ్యక్షుడు నిక్సన్ మాజీ — సొంతలాయరు "హార్బిట్‌కలమ్" బాంక్రు, ఫెడరల్ ఎన్నికల చట్టాలు ఉల్లంఘించినందుకు ఆరునెలల జైలు శిక్షను ఫెడరల్ జడ్జి జాన్ సిరికా విధించారు.

మురుగు నివారణ పనులకు ఈయేడు 450 లక్షలు ఖర్చు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18: డెల్టా ప్రాంతంలో మురుగు నివారణ కోసం ఈ సంవత్సరాంతానికి 450 లక్షల రూపాయల విలువ చేసే పనులను కృష్ణా, గోదావరి డెల్టా మురుగు నివారణ మండలి మంజూరు చేసింది.

ఇటీవలనే సమావేశమై ఈ మండలి చేసిన నిర్ణయాలను మధ్యంతరపు నీటిపారుదల శాఖామంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు వెల్లడిస్తూ, ఈ ఖర్చులో ప్రణాళికేతర సహాయంగా కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత ధన సహాయం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం అశిస్తోందన్నారు.

మంజూరు అయిన పనులలో మురుగు నివారణ పనుల అమలు సందర్భంలో కూలగొట్టిన వంతెనల పునర్నిర్మాణం కూడా పూర్తవుతుందని ఆయన వివరించారు.

ఇదిగాక పరిక్కడయినా డెల్టా ప్రాంతంలో మురుగు కాల్వలపై కొత్త వంతెనల నిర్మాణానికి స్థానిక సంస్థలు. అక్కడి ప్రజలు సగ భాగం ఖర్చు భరిస్తే మిగిలిన సగభాగం రాష్ట్ర ప్రభుత్వం భరించే ప్రాతిపదిక పై 25 లక్షల రూపాయలు కూడా కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు.

ఇప్పటివరకు 18 కోట్ల రూపాయలు మురుగు నివారణ నెమ్ము పనులు చేయడం జరిగిందని 20 కోట్ల రూపాయలు పనులు చేయాలన్నది లక్ష్యం కాగా మరొక రెండు కోట్లు కూడా త్వరలోనే పనులుఅవుతుందని ఆయన అన్నారు.

మొత్తం 25 కోట్ల రూపాయల ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. మురుగు నివారణ కార్యక్రమం అమలు పూర్తి అయ్యేసరికి ఖర్చు 66 కోట్ల రూపాయలకు పెరగవచ్చునని ఎరుగు అంచనాలో తేలుతున్నట్లు శ్రీ కృష్ణమూర్తినాయుడు చెప్పారు. ఇప్పటివరకు లభించిన మొదట్లో రాష్ట్ర ప్రభుత్వం తనంతట తానుగా యిచ్చిన 3 కోట్ల రూపాయలతో కలిపి 19 కోట్ల రూపాయల వరకు శీఘ్ర కార్యక్రమం పై అప్పుడే ఖర్చయినట్లు ఆయన తెలియజేశారు.

—:o:—

కొచ్చిన్, జూన్ 18 : కొచ్చిన్‌లోని 100 వ్రయువేటు బస్సుల పనివారు సమ్మె చేశారు. నలుగురు పనివారి తొలగింపు ఈ సమ్మెకు కారణమని తెలుస్తున్నది.

ఆరు సహకార కేంద్ర బ్యాంకులకు బహుమతులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18 : రాష్ట్రంలో వ్యక్తులనుంచి, సహకార సంస్థలు కాని ఇతర సంస్థలనుంచి గరిష్ఠ ధరవతులను సేకరించిన కేంద్ర సహకార బ్యాంకులకు నగదు బహుమతులను యిచ్చే పథకాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించింది.

ఈ పథకం క్రింద 1972—73 సంవత్సరానికి ప్రభుత్వం రు. 20 వేలు మంజూరు చేసింది.

ఈ బహుమతులకై బ్యాంకులను ఎన్నిక చేయడానికి ప్రభుత్వము ఒక సంఘాన్ని ఏర్పాటుచేసింది. ఈ సంఘంలో సహకార సంస్థల రిజిస్ట్రార్, వ్యవసాయ పరపతి శాఖ స్పెషల్ చీఫ్‌ఆఫీసర్, ప్రణాళిక, సహకారశాఖ ఉపకార్యదర్శి, రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు మేనేజింగ్ డైరెక్టరు, కొన్ని సహకార కేంద్ర బ్యాంకుల ప్రతినిధులు సభ్యులు వారు యిటీవల సమావేశమై 72—73వ సంవత్సరానికి ఈ బహుమతులను ఇవ్వాలని నిర్ణయించారు.

రాజమండ్రి సహకార కేంద్ర బ్యాంకు (1వ బహుమతి) రు. 5000, శ్రీ కోనసీమ సహకార కేంద్ర బ్యాంకు (2వ బహుమతి) రు. 3 వేలు, గుంటూరుజిల్లా సహకార కేంద్ర బ్యాంకు (3వ బహుమతి) రు. 2 వేలు.

రెండవ తరగతి : మెదక్‌జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (1వ బహుమతి) రు. 5 వేలు, ఖమ్మంజిల్లా సహకార కేంద్ర బ్యాంకు (2వ బహుమతి) రు. 3 వేలు, అదిలాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (3వ బహుమతి) రు. 2 వేలు.

21 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమం

హైదరాబాద్, జూన్ 18 : రాష్ట్ర శాసన సభ నియోజకవర్గంలోని శాసన మండలిలోని పది స్థానాలకు జరిగే ఎన్నికలలో పోటీ దాఖలైన 21 మంది అభ్యర్థుల అభ్యర్థి పత్రాలు సక్రమంగా ఉన్నట్లు ఎన్నికోద్యోగి శాసనసభ కార్యదర్శి శ్రీ ఎ. శంకరరెడ్డి ఇవ్వాళ ప్రకటించారు.

తమిళనాడుపోలీస్ శకటంలో బియ్యం దొంగ రవాణా

నాగరకోయిల్, జూన్ 18 : తమిళనాడు ప్రత్యేక సాయుధ పోలీసు శకటంలో 3000 కిలోగ్రాముల బియ్యాన్ని కేరళకు తరలిస్తుండగా శకటం డ్రైవర్‌పై అధికారులు కేసు నమోదు చేశారు.

ఆ శకటం తిరువల్వేలినుండి త్రివేంద్రంకు వెడుతుండగా పడపెరీవద్ద కట్టలోమ్బుక్ ట్రాన్స్‌పోర్టు బస్సులో మొన్నరాత్రి తనిఖీకొన్నది. ప్రమాదం దరిమిలా జరిగిన దర్యాప్తులో పోలీసు శకటంలో 3000 కిలోగ్రాముల బియ్యం దొరికింది.

ప్రమాదానికి సంబంధించినంతవరకు పోలీసు శకటం డ్రైవర్‌పై ట్రాఫిక్ పోలీసు కానిస్టేబిల్ కేసు నమోదు చేశాడు. కాగా బియ్యం అక్రమ రవాణాకు ఆహార ధాన్యాల స్పెక్టరు కేసు నమోదు చేశాడు.



"నూనె ధర తట్టుకోలేమన్నారుగా — కూరలు తరిగి పెట్టేశాను, వేరే వంట అవసరం!"

విడుదలైన అన్ని కేంద్రములలో...

50 వ రోజు

కృష్ణ సమర్పించు
PADMALAYA PICTURES
పద్మాలయా పిక్చర్స్
కృష్ణ నటించిన 100 వ. చిత్రం

అల్లూరి సీతారామరాజు

సినిమాస్కోపు & ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: జి. హనుమంతరావు
దర్శకత్వం: వి. రామచంద్రరావు B.A.(Hons)
సంగీతం: జి. ఆదిశేషగిరిరావు B.Sc.

TARAKARAMA

విజయవాడ	—	జైహింద్ టాకీస్
గుంటూరు	—	కృష్ణా పిక్చర్ ప్యాలెస్
విశాఖపట్నం	—	సంగీత్ (ఎ. సి.)
నెల్లూరు	—	శ్రీరామ్ (ఎ. సి.)
రాజమండ్రి	—	జయశ్రీ టాకీస్
కాకినాడ	—	సత్యగౌరి
తెనాలి	—	రామకృష్ణ
ఏలూరు	—	వెంకటేశ్వర టాకీస్
మచిలీపట్నం	—	దుర్గామహల్
గుడివాడ	—	బాలాజీ
భీమవరం	—	నటరాజ్
విజయనగరం	—	వెంకటేశ్వర
శ్రీకాకుళం	—	మురళీ టాకీస్
అమలాపురం	—	కమలేశ్వర టాకీస్
అనకాపల్లి	—	సత్యనారాయణ పిక్చర్ ప్యాలెస్
ఒంగోలు	—	శ్రీనివాస డీలక్స్ థియేటర్
చీరాల	—	శాంతి థియేటర్
తణుకు	—	వెంకటేశ్వరటాకీస్
తాడేపల్లిగూడెం	—	విజయ టాకీస్
పాలకొల్లు	—	మారుతీ సినిమా
పాయకరావుపేట	—	రామకృష్ణ చిత్రమందిర్
నిడదవోలు	—	రామకృష్ణ టాకీస్
తిరుపతి	—	పళని పిక్చర్ ప్యాలెస్
కడప	—	అప్సర
కర్నూలు	—	ఆనంద (ఎ. సి.)
అనంతపూర్	—	రామచంద్ర టాకీస్
బళ్ళారి	—	సెలక్టు పిక్చరు ప్యాలెస్
చిత్తూరు	—	శ్రీ గురునాథ టాకీస్
గుంతకల్	—	గీతా చిత్రాలయా
మదనపల్లి	—	శేషమహల్
హైదరాబాద్	—	సంగమ్ (ఎ. సి.)
సికిందరాబాద్	—	అంజలి
వరంగల్	—	రోజ్
ఖమ్మం	—	రాఘవమహల్
నిజామాబాద్	—	విజయా
కరీంనగర్	—	వరందాస్
బెంగుళూరు	—	కపిరి 70 m. m.

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. జ్యేష్ఠ బ. చతుర్దశి: 1974 వ సం. జూన్ 19 బుధవారం బుధ: బ. చతుర్దశి: ప. 1.32, రోహిణి: ప. 3.27, వర్జ్యం: ఉ. 8.05 మొదలు 9.33 వరకు, రా. 8.30 మొదలు 9.57 వరకు.

1974 వ సం. జూన్ 20 గురువారం గురు: బ. అమావాస్య ప. 10.26, పుష్యమి ప. 1.08, వర్జ్యం: రా. 8.38 మొదలు 10.04 వరకు.

కీ॥శే॥ శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకుగ దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మవధముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. జ్యేష్ఠ బ. చతుర్దశి: బుధవారం

శ్రీ జయప్రకాశ్ ఉద్యమం

—:o:—

ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ తమ వైఖరి, విధానాలని గురించి మరింత స్పష్టంగా చెప్పారు. బీహారు వ్యవహారం చెయ్యి దాటిపోయిందని ఆయన అన్నారు ప్రస్తుతపు శాసనసభ రద్దు అయి కొత్త ఎన్నికలు జరిగినట్లయితే తమ ఉద్యమం ఉపసంహరింపబడుతుందని శ్రీ నారాయణ చెప్పినట్లు తోస్తుంది. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమం మాత్రం ఆగదని ఆయన అన్నారు. ఆయన విప్లవం వస్తుందని ఎదురు చూడటం లేదన్నారు. కాని విద్యార్థుల ఆందోళనద్వారా అభ్యర్థుల అర్హతలు బయటపడవచ్చుననీ, చిన్న రాజకీయపక్షాలు కొన్ని కలిసిపోయి (ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చినట్లయితే) చిత్తశుద్ధితో, మంచి పరిపాలన చెయ్యగలిగిన బృందంగా ఏర్పడవచ్చుననీ అన్నారు. పదవులనుంచి తొలగింపబడుతారని భయపడేవారు మరికొంత నిజాయితీతో ప్రవర్తిస్తారని ఊహించవచ్చు. కాని కొంత కాలంగా ఏర్పడుతూ వచ్చిన పరిస్థితులు కొన్ని రకాల అవినీతి నయినా ప్రోత్సహించేట్లుగా ఉన్నాయని అనుకొనక తప్పదు. అధికారం, పరిపాలన కేంద్రీకరించుకుపోయినకొద్దీ అవినీతికి అవకాశాలు పెరిగి ప్రమాదం ఎక్కువ అవుతూ ఉంటుంది. గొప్ప ఆశయాల ఫలితంగా, మంచి ఉద్దేశాలతో తయారుచెయ్యబడిన ప్రణాళికలు, పథకాలు అనుకున్నట్లు పూర్తి కావటం లేదు. కొన్ని రకాల రాజకీయ ప్రచారం ఫలితంగా ద్రవ్యోల్బణాన్ని అధికం చేసే విధానాలు అనుసరింపబడుతున్నాయి. సదుద్దేశాలు కలవారు కూడా వీటన్నిటి ప్రభావాలకీ లొంగిపోతున్నారు. దేశం మొత్తంమీద ఔదాసీన్యం పెరిగిపోతోంది. శ్రీ జయప్రకాశ్ నారాయణవంటివారు కొందరు పట్టుదలతో ఉద్యమాలని లేవదియ్యటం కొంత ఆశని రేకెత్తించవచ్చు. వారు ఏమి సాధించగలుగుతారన్న ప్రశ్నకి సమాధానం మాత్రం దొరుకదు. అధికారంలో ఉన్నవారు కొందరు ఈ సర్వోదయ నాయకుడి ఉద్యమం సర్వోదయ నాయకుడి ఉద్యమం అనని శ్రద్ధతో గమనించి తమకి వీలయినంతవరకు సంస్కరణ కోసం ప్రయత్నించటం మొదలు పెడితే బాగుంటుంది. శ్రీ జయప్రకాశ్ నారాయణ ఉద్యమం ఒక విధంగా విఫలమయిపోయినప్పటికీ దానివలన ఎదురుచూడనిపరిణామాలురావచ్చు.

దేశంలో ద్రవ్యోల్బణం నిరోధానికి చర్యలు: ప్రణాళికాసంఘం ఖరారు

న్యూఢిల్లీ, జూన్ 18 : ప్రణాళికాసంఘం నిన్న శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షతను సమావేశమై, ద్రవ్యోల్బణాన్ని నిరోధించేందుకు కార్యక్రమము ఒకటి ఖరారు చేసింది. ఉత్పత్తి రంగం, ఆర్థిక విధానం, పరపతి విధానాలకి సంబంధించిన అంశాలు యీ కార్యక్రమములో పొందుపరిచారు.

ప్రణాళికాసంఘం ద్రవ్యోల్బణం అదుపు చేసేందుకు సమీప భవిష్యత్తులో గైకొనవలసిన చర్యల గురించి రెండున్నర గంటల సేపు చర్చ జరిపిన మీదట, '74—75లో లోటుదారి ద్రవ్య విధానం, బడ్జెట్‌లో పేర్కొనబడిన రు. 125 కోట్ల పరిమితిని మించటాన్ని అనుమతించరాదని, నిర్ణయించింది.

పరపతి విధానం సమీక్షించటం జరిగింది. ఈ విషయంలో తదుపరి తీసుకొనవలసిన చర్యలు అనుసరించే కార్యక్రమము గురించి రిజర్వు బ్యాంకు ప్రకటన చేయగలదని తెలుస్తోంది.

వీలయిన మేరకి ఆయా అంశాలలో సాదుపు సాధించేందుకు, ఆ విధంగా విద్యుచ్చక్తి, ఉక్కు, బొగ్గు మొదలయిన ముఖ్య కార్యక్రమాలకు అదనపు నిధులు సమకూర్చడానికి, ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాల రంగాలకు సంబంధించి పరిశీలించుటకు రెండు ఉపసంఘాలను ప్రణాళికాసంఘం నిన్న ఏర్పాటు చేసినది.

సమావేశానంతరము అధికార ప్రతినిధి ఒకరు విలేఖరులకు క్లుప్తంగా విషయాలను తెలియచేస్తూ, తదుపరి జరుపదగు కరువు భత్యం సవరణల సమస్య గురించి, ఆర్థిక కార్యదర్శి అధ్యక్షత క్రింద గల ప్రణాళికేతర వ్యయానికి సంబంధించిన ఉపసంఘం పరిశీలిస్తుందని చెప్పారు. ప్రస్తుతం వివిధ పద్ధతులలో వేర్వేరు అంశాల క్రింద ఇవ్వబడుతున్న సబ్సిడీలని రద్దు చేయటానికి గల సాధ్యతాలను కూడా యీ ఉపసంఘం పరిశీలించగలదని, ఆ ప్రతినిధి వివరించారు.

ప్రణాళికా వ్యయానికి సంబంధించిన ఉపసంఘం క్యాబినెట్ కార్యదర్శి అధ్యక్షత క్రింద పనిచేస్తుంది. ప్రణాళికారంగంలో నిధుల అవసరాల గురించి యీ ఉపసంఘం పరిశీలిస్తుంది. వీటిలో కొన్నింటి అనివార్యమైన అవసరాలను, యితర రంగాలలో కోతలు విధించటం ద్వారా తీర్చటానికి వీలుగా యీ పరిశీలన జరుగుతుంది.

కేంద్రం రాష్ట్రాల సాధారణ వనరుల పరిస్థితిని కూడా ప్రణాళికాసంఘం సమీక్షించడం జరిగింది. అదనపు వనరులు సమీకరణ సమస్యల గురించి— రాష్ట్రాల ముఖ్యమంత్రులతో విడివిడిగా ఆర్థిక మంత్రి ప్రణాళికా శాఖ మంత్రి చర్చలు జరపాలని నిర్ణయించింది. విద్యుచ్చక్తి, నీటిపారుదల కార్యక్రమాలని పటిష్టంగా అమలు చేయుట గురించి కూడా వారు చర్చించాలని ప్రణాళికాసంఘం నిర్ణయించింది. ఆహారధాన్యాలు, వాక రకం వస్త్రాలు సహా అత్యవసర వస్తువుల పంపిణీ పద్ధతి సాగించుటకే తీసుకు గురించి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రులలో ఆర్థిక, ప్రణాళికా శాఖల మంత్రులు చర్చించాలని సమావేశం నిర్ణయించింది.

జూన్ 19న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రితో సమావేశం జరపటంతో, రాష్ట్రాలలో యీ చర్చలకు, ఆర్థిక, ప్రణాళికా శాఖల మంత్రులు ఉపక్రమిస్తారు. జూలై నెల ఆఖరులోగ యీ చర్చలు పూర్తికాగల అవకాశం ఉందని భావిస్తున్నారు.

కరువుభత్యము, డి. ఏ. సవరణ సమస్యని నిరవధికంగా నిలిపి ఉంచటం జరిగిందా? అన్న ప్రశ్నకి, "కోర్కెలకు అనుగుణంగా లోటుదారి పద్ధతిని ఎట్లా నివారించవలెనో చూడవలసి ఉంది" అని ఆ ప్రతినిధి జవాబిచ్చారు.

అనివార్యమైన కోర్కెలు ఏవో మరింపు జరగాలి. అనివార్యమైన కోర్కెలను తీర్చేందుకు తప్పించుకోటానికి వీలయిన అవసరాలకు సంబంధించి కోత విధించవలసి ఉంటుంది. బడ్జెట్‌లో పేర్కొనబడిన పరిమితులను అతిక్రమించరాదు, అనేది ప్రధాన లక్ష్యం".

అంత అవసరము లేని కార్యక్రమాలపై వ్యయాన్ని తగ్గించాలనే విధానాన్ని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రాలకి కేంద్రం చేసే సహాయం విషయమై కూడా, రెండు ఉప సంఘాలు పరిశీలించగలవు.

ద్రవ్యోల్బణం ఆరికట్టుటకు బొంబాయి ఆర్థికవేత్తలు ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి పత్రంలో సూచించిన అంశాలని గురించి నిన్నటి సమావేశంలో పరిశీలించటం జరుగలేదు, అని ప్రశ్నలకి జవాబిస్తూ పై ప్రతినిధి తెలియజేశారు. అయితే ప్రణాళిక ఖరారు చేసే సమస్య కూడా సమావేశం చేపట్టలేదు"

ఉత్పత్తి విషయమై ప్రణాళికాసంఘం ఆహారధాన్యాలు సూచనలు జనుము వస్త్రములు ముఖ్యంగా ముతకబట్టలు మధ్య రకం వస్త్రాలు తదితర అత్యవసర వస్తువులు ఉత్పత్తిని పెంచవలసిన అవశ్యకతను గురించి సమావేశం ప్రాధాన్యతనిచ్చి పరిశీలించింది. ఆ వస్తువులు పంపిణీ విషయం కూడా ప్రధానంగా పరిశీలించబడింది.

ఎరువులూ తెగుళ్ల మందుల పరిస్థితిని కూడా ప్రణాళికాసంఘం చర్చ జరిపింది. దేశంలో ఎరువుల ఉత్పత్తి పెంచటం ముఖ్యమని సమావేశం గట్టిగా అభిప్రాయపడింది.

కీలక రంగాలకు సంబంధించిన — బొగ్గు ఉక్కు— సిమెంటు విద్యుచ్చక్తి ఉత్పత్తి కూడా పరిశీలన జరిగింది. విద్యుచ్చక్తి విషయములో పూర్తికావచ్చే పథకాలకు ప్రాధాన్యత యివ్వాలని నిర్ధారించబడ్డది.

1974-75లో ఉత్పత్తి లక్ష్యం 95 మిలియనుల టన్నులుగా నిర్దేశించబడిన బొగ్గు ఉత్పత్తికి సంబంధించిన అవసరాలని కూడా పరిశీలన చేయటం జరిగింది.

1974-75కు సంబంధించి ఇదివరకే ఆమోదించబడిన తమ కార్యక్రమాలకు అదనంగా రు. 90 కోట్ల అవసరం అని ఉక్కు మంత్రిత్వ శాఖ కోరటం జరిగింది.

నిజామాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి వోటమిపై దర్యాప్తు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జూన్ 18 : నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి జరిగిన ఎన్నికలో, పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా బాధ్యతాయుతులైన కాంగ్రెసువాదులు కొందరు పనిచేశారనీ, అందుకని కాంగ్రెసుకు వోటమి సంభవించిందనీ, పార్లమెంటు సభ్యులు, లెజిస్లేటర్లు, జిల్లాపరిషత్ అధ్యక్షులు, వృద్ధ కాంగ్రెసు వాదులు సహా బాధ్యతాయుతులైన కాంగ్రెసువాదులు ఏర్పాటులు చేసి ఉండటాన, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ దర్యాప్తు కమిటీని ఒకటి నిర్వాటుచేశారు. ఈ దర్యాప్తు కమిటీలో, సీనియర్ పార్లమెంటు సభ్యుడు శ్రీ పెండేంటి వెంకటసుబ్బయ్య, ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ పాగ పుల్లారెడ్డి ఉన్నారు. ఈ కమిటీలో వెంటనే నిజామాబాద్ జిల్లాకు వెళ్లి, ప్రత్యక్షంగా దర్యాప్తు చేసి, తగు చర్య గైకొనే నిమిత్తం ఒక నివేదికని సమర్పించవలసిందిగాను, అందులో వారు చేయగల సూచనలు కూడా చేయవలసినదిగాను తెలియజేశారు.

విద్యుచ్చక్తిశాఖ మంత్రి శ్రీ జి. రాజారాం నాయకత్వంలోని ఒకవర్గం వారంతా కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసినట్లు వీర్రాదులు వచ్చినవనీ, ఆ విషయమై దర్యాప్తు చేయుటకు, పదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఇద్దరు సభ్యులతో ఒక కమిటీని నియమించారనీ పి. టి. ఐ. భోగట్టా

కామరాజ్ దగ్గరకు పి. సి. సేన్ రాయబారం

కలకత్తా, జూన్ 18 : సంస్థా కాంగ్రెసుకు రాష్ట్ర స్థాయిలోనయినాసరే, అధికార కాంగ్రెసు పార్టీతో ఎన్నిధమైన అవగాహన ఉండరాదనే ఆ పార్టీ వైఖరిని శ్రీ కె. కామరాజ్ ఆమోదించేట్లుగా ఆయనను దారికి తీసుకురావటానికి, వచ్చే వారాంతంలో ఆయనతో, పశ్చిమబెంగాలు సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ పి. సి. సేన్, సమావేశం జరుపనున్నారు. ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా, ప్రదేశ్ కమిటీ అధ్యక్షుల సమావేశం అనంతరం నిన్న ప్రకటించారు.

తమిళనాడులో పార్టీ సభ్యత్వం 3 లక్షలు ఉన్నది. అనగా మొత్తం దేశంలో, యీ పార్టీకి ఉన్న సభ్యత్వం 10 లక్షలలో యిది దాదాపు మూడవ వంతు. అన్ని సంస్థ పి.సి.సి.ల కంటే అధికంగా సంఖ్యాబలం ఉన్న పి.సి.సి. ని (తమిళనాడు పి.సి.సి.) తమకు దూరం చేసుకోవటం కూడదని పని అని నిన్నటి సమావేశంలో సంస్థా కాంగ్రెసు పి.సి.సి. అధ్యక్షులు నిర్ణయించారు.

కిందటి దఫా పుదుచ్చేరి ఎన్నికల నందు ఎంపీ, కాంగ్రెసులో, సంస్థా కాంగ్రెసు కుదుర్చుకోటం జరిగిన అవగాహన రద్దు చేయబడాలని, సంస్థా కాంగ్రెస్ కార్యవర్గం యించిన ఆదేశాన్ని పాటించాలని శ్రీ కామరాజ్‌పై గట్టి ఒత్తిడి తీసుకురావటం తమ పార్టీకి యిష్టంలేదని ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ శ్రీ మెహతా స్పష్టం చేశారు.

శ్రీ కామరాజ్ నిజాయితీకి పేరెన్నికగన్న ప్రముఖ నాయకుడు, పార్టీ పట్ల ఆయన విధేయత ఎవ్వరూ శంకించజాలనిది అని అన్నారు శ్రీ అశోక్‌మెహతా. సంస్థా కాంగ్రెసుతో తమిళనాడు పార్టీ విభాగము తెగతెంపులు చేసుకోనేట్లుగానీ, తమిళనాడులోని తమ పార్టీ విధానానికి ఆగ్రహం కలిగేట్లుగానీ, యీ విషయం గురించి బలవంతపు ఒత్తిడిని తమ పార్టీ తేదలచలేదు, అని ఆయన చెప్పారు.

రాష్ట్రపతి పదవికి ఎన్నికలో పోటీ చేసేందుకు ప్రతిపక్షాల తరపున అంగీకారం అయ్యే అభ్యర్థిని నిర్ణయించటానికి, ఇతర ప్రతిపక్ష పార్టీలతో సంప్రదింపులు జరుపుటకు పార్లమెంటులోని తమ పార్టీ నాయకులయిన, శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ జ్యోతిబసు దన్ మిశ్రా సంసిద్ధంగా ఉన్నారు, అని శ్రీ మెహతా ప్రకటించారు. రాష్ట్రపతి ఎన్నికల పోటీలో మొత్తం వోట్లలో 32 శాతం ప్రతిపక్షాల చేతిలో ఉన్నదనీ, అయితే సి.పి.ఐ, అధికార కాంగ్రెసులో చేతులు కలిపే అవకాశం ఉంది. కనుక, ప్రతిపక్షాలకు వాస్తవంగా 25 శాతం వోట్లు మిగులుతాయనీ, ఆయన చెప్పారు.

ప్రతిపక్షాలు రాష్ట్రపతి పదవికి పోటీ కోసం తమ అభ్యర్థి గురించి ఆంగీకారానికి రాలేని ఎడల, పోటీ చేసే అభ్యర్థులలో తన మద్దతును ఎవ్వరికి ఇవ్వాలో తమ పార్టీ ఇష్టాయిష్టానుసారం నిర్ణయించుకుంటుందని, శ్రీ మెహతా తెలియజేశారు.

పూనా నగర పాలక సంఘంలో ఏ పార్టీకి మెజారిటీ రాని స్థితి

పూనా, జూన్ 18 : పూనా నగరపాలక సంఘం ఎన్నికలలో జరుగుతుందని అనుకొన్నట్లుగానే, అచ్చితమయిన మెజారిటీ సంపాదించాలని పోటీ పడిన మూడు ప్రముఖ పార్టీల ప్రయత్నాన్ని, ఇండిపెండెంట్‌లు కమ్ము చేశారు.

నగరపాలక సంఘంలో మొత్తం స్థానాలు 75.

కాంగ్రెసు బలం 36 నుంచి 24కి తగ్గిపోయింది. కాంగ్రెసు డిప్యూటీ మేయరు శ్రీ శ్రీకృష్ణవైద్య, స్థానిక సంఘాల చెయిర్మన్ శ్రీ శ్రీకాంత్ బి. షిరోళే వోడిపోయారు.

నాగరి సంఘటన బలం 12 నుంచి 16కు పెరిగిందిగానీ, ఈ సంఘటన బలపరచిన సంస్థా కాంగ్రెసుకి చెందిన శ్రీ శాంతారామ్ మందివేకర్ వోడిపోవటం జరిగింది. ఇప్పటివరకు ఉన్న నగరపాలక సంఘంలో సభ్యుడుగా ఉంటున్న శ్రీ ఎం. హెచ్. కీరాత్ ఆయనను వోడించారు.

—:o:—

ఆకాశవాణి కార్మికుల కార్యక్రమ సలహాసంఘ సమావేశం

హైదరాబాద్, జూన్ 18 : ఆకాశవాణి హైదరాబాద్, విజయవాడ కేంద్రాలనుంచి తెలుగులో కార్మికులకోసం ప్రసారం అయ్యే కార్యక్రమాల తాలూకు సలహాసంఘం హైదరాబాద్ కేంద్రం స్టేషన్ డైరెక్టర్ శ్రీ పి. బాలగంగయ్యార్తి అధ్యక్షతన సమావేశం అయింది. ఇంతకుముందు ప్రసారం అయిన కార్యక్రమాలను సమీక్షించి ఇవి ఉత్తమంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తపరచారు.

స్వయం ఉపాధికల్పన, కర్మాగారాలలో భద్రతకోసం ఏర్పాట్లు, చిన్న తరహా పరిశ్రమలు, పరిశ్రమల అభివృద్ధికై బ్యాంకులు చేస్తున్న కృషివంటి విషయాలకు సంబంధించి ఇంకా మరికొన్ని కార్యక్రమాలు ప్రసారం చెయ్యాలని సభ్యులు సూచించారు.

ఈ సమావేశానికి శ్రీ పి. ఎస్. బాలాజీదాస్ రాజమండ్రి, శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు, గుంటూరు, శ్రీ సి. వి. చలపతిరావు, శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు విజయవాడ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మికశాఖ సహాయకమీషనర్ శ్రీ షషిమ్ కూడా హాజరయ్యారు.

"వెండి తెర వెలుగు"

ఈమె స్వస్థలం రాజమహేంద్రవరం. పెద్దల పెట్టిన పేరు సరస్వతి. సొగసుగా వుండాలని తన పేరును సరసగా మార్చుకుంది. మెట్రిక్ వరకే చదివింది. వయసు యిరవై మూడు. చిన్నతనంలో సినిమాలు ఎక్కువగా చూచేది. జమున సినిమా వస్తే క్యూలో మొదట మనిషిగా నిలబడేదట. శారద చిత్రం విడుదలయితే, అందరి కంటే ముందు యీమె ఆ సినిమాను చూచేదట. వాళ్ల లాగా తను కూడా అద్దం ముందు నిలబడి ప్రాక్టీస్ చేసేదట.

తనకు నటి కావాలన్న వుద్దేశం ఏమాత్రం లేదట. కుటుంబ పరిస్థితులు తనను రంగం పూయడానికి పురికొల్పాయట.

మద్రాసుకు వచ్చి ప్రముఖ దర్శకులను, నిర్మాతలను వేషం అడిగిందట. చాలామంది వాగ్దానం చేశారట. "కృష్ణవేణి", 'బంట్రోతు భార్య', 'మాయింటి కోడలు' చిత్రాలలో చిన్నపాత్రలను పోషించిందట.

పబ్లిసిటీ పత్రికలలో పోజుల్లో ఎక్కువగా కనిపిస్తున్న యీ తరుణంలో యీమె రాక మంచిదే. అప్పటిని గాకపోయినా అందగాడ అని యీ పోటో చెపుతుంది. ఈమె యిప్పుడు సరసు కాదు, చందన!

దినఫలం

19 6 1974 బుధవారం

శక సం. 1896 జ్యేష్ఠమాసం 29

* మేషం:— భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. మూతన విషయాలను తెలుసుకుంటారు.
* వృషభం:— మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి.
* మిథునం:— శ్రమపడినా ఫలితం దక్కదు. సహనముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.
* కర్కాటకం:— మీ ప్రయత్నాలు ఫలించగలవు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.
* సింహం:— స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. దైనందిన కార్యాలు నెరవేరతాయి. ప్రయాణాలు వాయిదావేయటం మంచిది.
* కన్య:— వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. ఆరోగ్యం బాగుంటుంది.
* తుల:— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఆందోళన కలుగుతుంది. అవసరమైన వ్యయం చేస్తారు.
* వృశ్చికం:— రావలసిన డబ్బు అందుతుంది. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.
* ధనుస్సు:— మీరు అనుకునేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.
* మకరం:— వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.
* కుంభం:— ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. పుణ్యకార్యాలు చేస్తారు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.
* మీనం:— సంతోషకరమయిన వార్తలను వింటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

— మహేష్.

కొల్లేటి సహకార వ్యవసాయ సంఘాలకు ఋణసౌకర్యం

కైకలూరు, జూన్ 18 : కైకలూరు తాలూకాలోని కొల్లేరు ప్రాంతంలోగల సహకార వ్యవసాయ సంఘాలవారు ఎదుర్కొంటున్న రెండు ముఖ్యమయిన సమస్యలపై సహకారశాఖమంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు నిన్న అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుని ఆ సమస్యలను పరిష్కరించారు. శ్రీ సుబ్బారావు నిన్న చటకాయి గ్రామంలో గల సహకార వ్యవసాయ సంఘాలను పరిశీలించారు. సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ టి. లక్ష్మారెడ్డి తదితర అధికారులు కూడా ఆయన వెంట వున్నారు.

కరకట్టలను నిర్మించుకోవడానికి ఈ సంఘాలకు నాలుగు లక్షల రూపాయల మేరకు మధ్యకాలిక ఋణాలను మంజూరు చేయడానికి బందరు కేంద్ర సహకార బ్యాంకు అంగీకరించింది. ఈ బ్యాంకును ప్రభుత్వం పూచీ వుండగలదని శ్రీ బత్తిన సుబ్బారావు హామీ యిచ్చారు. వ్యవసాయ సహకార సంఘాలకు ఈ బ్యాంకు వారు ఇచ్చినగో యిచ్చిన 8 లక్షల రూపాయల స్వల్పకాలిక ఋణాలను మధ్యకాలిక ఋణాలుగా మార్చడానికి బ్యాంకుకు అనుమతించడానికి కూడా మంత్రి అంగీకరించారు. సంటలు సండకు పోవడం వల్ల సహకార సంఘాలవారు గత నాలుగేండ్లుగా ఋణ తీర్మానం చేయడం లేదు.

స్థానిక సినిమాహాలులో జిల్లా పరిషద్ అధ్యక్షుడు శ్రీ పి. కోళి స్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి ప్రసంగించారు. కైకలూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. ఎస్. రాజు, పెదపాడు సమితి అధ్యక్షుడు శ్రీ గారపాటి చిన కనకయ్య, శ్రీ సంయిరు గంగరాజు, శ్రీ పి. కన్నయ్య, శ్రీ డి. భూషణం ప్రభృతులు మంత్రి నిర్ణయాలను హర్షిస్తూ ప్రసంగించారు

కైకలూరు తాలూకాలోని 10 గ్రామాలకు చెందిన భూమిలేని నిరుపేదలకు 214 పట్టాలను మంత్రి పంచిపెట్టారు

కొల్లేరు ప్రాంతంలో 75— సహకార వ్యవసాయ సంఘాలు వున్నాయి. వీటికి ప్రభుత్వం 8 వేల ఎకరాల భూమిని కౌలుకు ఇచ్చింది. 5 వేల మందికి వీటివల్ల ఉపాధి లభిస్తోంది.

ఇజేల్‌కు సహాయం: నిక్సన్ వాగ్దానం

బెరూసలేమ్, జూన్ 18 : భవిష్యత్తులో ఇజేల్‌కు అమెరికా నుంచి లభించే సైనిక ఆర్థిక సహాయం దీర్ఘకాలిక ప్రాతిపదికపై పొందగలదని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ఇజ్రేలీ ప్రధాని యిత్జాక్ రాబిన్‌కు తెలియజేశారు.

శ్రీ నిక్సన్ ఇజ్రేలీ పర్యటన ముగిసిన సందర్భంగా నిన్న వెలువడిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం వెల్లడయింది. ఇజ్రేల్‌లో విద్యుదుత్పాదనకోసం అణువిద్యుత్ రియాక్టర్లను కూడా అమెరికా అందజేయగలదని సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

అమోదితమైన ఋణాలక్రింద అణు సాంకేతిక పరిజ్ఞానాన్ని, అణుఇంధనాన్ని కూడా ఇజ్రేల్‌కు లభింపచేయడానికి అమెరికా అంగీకరించింది. ఇందుకు సంబంధించి ఈ నెలలో ఒక తాత్కాలిక ఒప్పందాన్నికుదుర్చుకుంటారు.

అధ్యక్షుడు నిక్సన్ నిన్న టెల్‌అవీవ్ నుంచి అమ్మాన్ బయల్దేరి వెళ్ళారు.

—:o:—

శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం అభివృద్ధి

బెంగుళూరు, జూన్ 18 : దేశంలో అయారయ్యే సౌండింగ్ రకాలలో కూడిన పెద్ద రాకెట్లను ప్రయోగించే కేంద్రంగా శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని అభివృద్ధి పరుస్తున్నారు. ఇక్కడి నుంచి ప్రయోగించే రాకెట్లలో సౌండింగ్ రాకెట్లు ఉపగ్రహ వాహక రాకెట్లు కూడా ఉంటాయి. భారతప్రభుత్వ రోదసీ వ్యవహారాల శాఖ 1973—74 వార్షిక నివేదికలో పై విషయాలను తెలియజేసింది. 1971లో ఏర్పాటయిన శ్రీహరికోట కేంద్రం నుంచి ఇంతవరకు 19 రాకెట్లను ప్రయోగించారు. ప్రతేక పర్యవేక్షక సదుపాయాలు, రాకెట్ ప్రయోగ వేదిక కూడా ఇక్కడ ఏర్పాటవుతున్నాయి.

వాషింగ్టన్, జూన్ 18 : కర్నాటకలో పెద్ద ప్రమాణం అభివృద్ధికి 21 కోట్ల 90 లక్షల డాలర్ల ఇవ్వడానికి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థవారు అంగీకరించారు.

వెండి, బంగారం ధరలు

జూన్ 18

బొంబాయి మార్కెట్		
వెండి రెడీ	రు	88 0'
బంగారం	రు	405—0
ఢిల్లీ మార్కెట్		
వెండి రెడీ	రు	1158 00

వాతావరణంలో చైనా అణ్వస్త్ర పరీక్ష. జపాన్. ఆస్ట్రేలియాల తీవ్ర నిరసన

టోక్యో, జూన్ 18 : నిన్న చైనా వాతావరణంలో జరిపిన అణ్వస్త్ర పరీక్షవల్ల రేడియో ధార్మికధూళి తమదేశంలో ఎక్కడైనా పడిందేమో దేశవ్యాపితంగా పరిశీలన జరపాలని జపాన్ వాతావరణ సంస్థ తమ దేశంలోని వాతావరణ పరిశీలక కేంద్రాలన్నింటిని ఆదేశించింది.

సోమవారం చైనా అణ్వస్త్ర పరీక్ష జరిపినట్టు తాము ధృవపరచుకున్నామని అమెరికా అణుశక్తి సంస్థ జపాన్‌కు తెలియజేసింది అధికారవర్గాల వారన్నారు.

చైనా లోగడ జరిపిన 15 అణ్వస్త్ర పరీక్షలవల్ల జపాన్‌లోని వివిధప్రాంతాల్లో రేడియో ధార్మిక ధూళిపడినట్టు కనుగొనడం జరిగింది. ఈ అణుధూళి జపాన్‌పై పడింది, లేనిదీ తెలుసుకొనడానికి 24 నుంచి 36 గంటలు పడుతుందని నిపుణులు భావిస్తున్నారు.

చైనా జరిపిన ఈ అణ్వస్త్ర పరీక్షవల్ల జపాన్ తీవ్ర విచారం వ్యక్తంచేసింది. ఈ అణ్వస్త్ర పరీక్షవల్ల ప్రత్యక్షంగా కాని, పరోక్షంగాకాని జపాన్ ప్రజలకు ఏమైనా నష్టం కలిగితే చైనా ప్రభుత్వంనుంచి పరిహారం కోరేహక్కు జపాన్‌కు కలదని తెలిసింది.

బలప్రయోగం జరగరాదని, శాంతి నెలకొనాలనివాంఛిస్తున్న జపాన్, చైనా ఈ విధంగా అణ్వస్త్ర పరీక్ష జరిపినందుకు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నదని జపాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిరకాల అణ్వస్త్ర పరీక్షలు వెంటనే ఆపివేయబడగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఆస్ట్రేలియా నిరసన

కాన్‌బెర్రా, జూన్ 18 : చైనా, ఫ్రాన్సులు వాతావరణంలో జరిపిన అణ్వస్త్ర పరీక్షల పట్ల లాంఛనప్రాయంగా నిరసన తెలుపడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రధాని విట్లామ్ నేడు ప్రకటించారు.

వాతావరణంలోఅణ్వస్త్రపరీక్షలు జరపడం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధమని తాను భావిస్తున్నట్టు ఆయన తెలిపారు.

లోగడ జరిపిన అణ్వస్త్ర పరీక్షల పట్ల తమ ప్రభుత్వం నిరసన తెలిపిందని, ఫ్రాన్సును ఈ సందర్భంగా అంతర్జాతీయ న్యాయస్థానానికి కూడా తీసుకువెళ్లిందని ఆయన అన్నారు.

అంతర్జాతీయ న్యాయస్థానాన్ని చైనా గుర్తించలేదని, అందువల్ల ఆదేశంపై చర్య తీసుకోవడం సాధ్యంకాదని ఆయన అన్నారు.

వాక్ రేడియో ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 18: చైనానిన్న టోప్‌నార్ ప్రాంతంలో వాతావరణంలో ఒక మెగాటన్ శక్తిగల అణ్వస్త్ర పరీక్ష జరిపిందని పాకిస్తాన్ నేటి ఉదయం ప్రకటించింది. కాని దీనిపై ఎలాటి వ్యాఖ్యానం చేయలేదు.

చైనా ఆణ్వస్త్ర పరీక్షను గురించి అమెరికా అణుశక్తి సంస్థ చేసిన ప్రకటనను పాకిస్తాన్ రేడియో నేటి ఉదయం ప్రసారం చేసింది.

చైనా జరిపిన అణ్వస్త్ర పరీక్ష, అణ్వస్త్రాల నిర్మాణంలో ఆదేశం విజయపథంలో వైపు దశకు చేరుకున్న విషయాన్ని ప్

వధువు కావలెను

ఆంధ్ర బ్రాహ్మణ యువకునకు వయస్సు 33 సం., ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ అయి, అమెరికాలో స్థిరనివాసం. వధువు ఇంటర్మీడియెట్ లేక బి. ఏ. గాని చదివి ఉంటే మంచిది. అన్ని వివరములతో ఫోటో, జాతకంతో Apply చేయవలెను. వరుడు జూలై ఆఖరు వారంలో ఇండియా వస్తున్నాడు.

జి.వి.ఆర్. కృష్ణారావు, బి.ఇ.ఎం.టి. ఇ. జోనల్ ఇంజనీర్, హిందూస్తాన్ స్టీల్‌వర్క్స్ కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్. 1/1, కబీర్‌రోడ్, కలకత్తా—26.

మిషనరీ

మోడీవారి వద్దకు రండి: శ్రేష్ఠమైన సరసమైన వర్క్‌షాపు మిషనరీ (లేతులు డ్రిల్లింగులు, వెల్డింగ్ (ట్రాన్స్‌ఫార్మర్లు, గ్రైండింగ్‌వుండర్లు, షీరర్లు, స్క్రైబ్ (వెన్నులు) ఎంటింగ్ (ప్రెస్, సామిల్స్ మిషన్లు పాందండి. దక్షిణ ఇండియా యందంతటా వేలాది సంఖ్యలో ఈ యంత్రములు పనిచేయుచున్నవి. ఐదు ఏండ్ల వూచీ,వందలాది మిషనులనుండి మూగానున్నవి. మా షో రూమునకు విచ్చేయండి. స్వయంగా సంతృప్తి పొందండి. హైర్ పర్చేస్ విధానంబూడా వెంటనే లభించును. 28ఇ, పోస్ట్ ఆఫీసు వీధి, మదరాసు—1.

కాకినాడ మునిసిపాలిటి

టెండరు నోటీసు

AAP 4589 లారీకి AAP 1282 మరియు A A P 1658 ట్రాక్టర్లు (ఎస్కార్ట్—37)కును మరామతులుచేయుటకు నిర్ణీత షెడ్యూలులో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. షెడ్యూళ్లను రు. 5.05 వంతున ఒక్కొక్క దానికి చెల్లించి పొందవచ్చును. టెండర్లను కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరువారిచే 3—7—74 సా. 4 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు సా. 5 గంటలకు హాజరయిన టెండర్ల సమక్షమున తెరువబడును. ఒక్కొక్క వాహనమునకు రు. 300లు వంతున సెక్యూరిటీ డిపాజిటును నగదుగా చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు. వివరములను ఏ పని రోజులలోనైనను ఈ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును. ఆఫీసు ఆవరణలో వాహనములను తనిఖీ చేసుకొనవచ్చును.

(సం) ఎం. ఎస్. వరప్రసాదరావు, కమీషనర్ & స్పెషల్ ఆఫీసర్.

ఏజంట్లు కావలెను

1975కొమ్మలకాలెండర్లకుఏజెంట్లు(కమిషన్ 40%) కావలెను. అల్పం డిపాజిటు రు. 36 చెల్లించవలెను. The Majestic cffset Printers P B. No.89, Sivakasi.

WANTED

నర్సరీనుండి 5 వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం బోధించుటకు ఉపాధ్యాయినులు ఇంటర్‌మీడియెట్, మెట్రిక్, 10వ తరగతి బోధించుటకు, ఉపాధ్యాయినులు ఉపాధ్యాయుల నుండి25.6.74లోపు కావలసిన జీతము తెలుతెలుపుతూ, దరఖాస్తులు పంపుమువి.

పి. టి. టి. కాలేజి, తిలక్‌రోడ్, తిరుపతి.

కావలెను

ఎస్.బి.ఎస్. వోరియంటల్ కాలేజి ఫర్ ఉమెన్. తణుకు. పశ్చిమగోదావరి జిల్లా

పై కళాశాలలో పని చేయుటకు భాషా ప్రవీణ, విద్యా ప్రవీణ రెండు అర్హతలు కల్గి ఫస్ట్ అండ్ సెకండ్ క్లాసులో ఉత్తీర్ణులైన వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. స్త్రీ అభ్యర్థినులకు ప్రాధాన్యత యివ్వబడును దరఖాస్తులు కరస్పాండెంటుకు పంపుతూ నకలు ఆంధ్ర విశ్వవిద్యాలయం, రిజిస్ట్రార్,వాల్తేరు వారికి ది. 24.6.74 లోపల పంపవలెను.

కళాశాల పునః ప్రారంభం ది. 24.6.74 ఒ. ఎస్. ఎస్. ఎల్. సి., ఎంట్రెన్సులో కృతార్హులైన విద్యార్థినులను చేర్చుకొనబడును.భాషా ప్రవీణ యితర క్లాసులకు కూడా ప్రవేశము కలదు. ప్రతిభావంతులైన విద్యార్థినులకుఉచిత భోజన, వసతి సమపాయములు కలవు.

అయ్యగారివిశ్వేశ్వరరావు, కరస్పాండెంటు. తణుకు, ది. 17.6.74.

పోయినది

విజయవాడ కొప్పరస్తులు లేటు మా అండ్రగిరగు సనకా వెంకటవేణుగోపాలరావు గారు నా పేరను ది. 28—9—64 తేదీన వ్రాయించి దస్కిలా 2.12.64 తేదీని విజయవాడ సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో నెం.1106 4 నెంబరు రిజిస్టరీ చేయించిన ఆసలు దస్తావేజు [original] నేను 15—6—74 తేదీని విజయవాడ సిటీ బస్‌లో ప్రయాణము చేయుచుండగా పోయినది. ఎవరికైననుదొరికిన యడల సదరు దస్తావేజును యీ క్రింది అడ్రసుకు తెచ్చి యిచ్చిన యడల తగు పారితోషికము యివ్వబడును.

ఖిల్లు, సనకా కృష్ణారావు. కవుతా వారి వీధి పూర్ణానందం పేట, విజయవాడ—3

విజయనగరం ప్రాంతంలోని చక్కెర వ్యాధి గ్రస్తులకు శుభవార్త !

హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ ఎస్.ఎం. కాద్రి విజయనగరం అప్పరలాడ్డి (గాంధీరోడ్)లో నేటినుండి కొద్ది రోజులు మాత్రమే మకాం చేస్తున్నారు. చక్కెర వ్యాధి గ్రస్తులు శ్రీ ఎస్. ఎం. కాద్రి వారివంశపారంపర్యా వస్తున్న సుహత్తర విధానముతో మాతన జీవితమును, శక్తిని పొందేగ మహదవకాశమును వినియోగించుకొనండి.

ఎం. ఎస్. పాషా, మేనేజరు.

ఆదివారంతో సహా సంప్రదించు వేళలు
ఉ. 9 నుండి 1 గం సా. 4నుండి రాత్రి7 గంటలవరకు.
హెడ్డాఫీసు: యూకుల్‌పురా, హైదరాబాదు —500023.

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్,

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

ఈ క్రింది పాజెకుల విషయంలో "లెటర్స్ ఆఫ్ ఇంటెంట్" కలిగియున్నది.

1. సెమి కండక్టర్ డివైసెస్— 10 మిలియన్ PCS. P. A (Diodes and Transistors
2. కెపాసిటర్స్. . .

(i Satyrol x/Polyest r film—	10 MLN- Pcs. PA	
(ii Electrolytic Capacitors:—	5	Do
(iii) Germic Trimmers :—	5	Do.
(iv) Tantalum Capacitors :—	3	Do.

రాష్ట్రంలో సంయుక్త రంగంలో ఈ యూనిట్లు నెలకొల్పుటకు ఉత్సాహం వుండి, ఆర్థిక సహకారమును అందివ్వగల ఆసక్తి గల సంస్థలు నుండి కార్పొరేషన్ దరఖాస్తులు కోరుచున్నది.

సుస్థిరమైన ఆర్థిక స్థోమత వుండి పై ప్రాజెక్టులో ఆసక్తిగల సంస్థలు ఈ క్రింది చిరునామాకు వ్రాయవచ్చును.

మేనేజింగ్ డైరెక్టర్
ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్,
B 1-174. ఫతేమైదాన్ రోడ్.
హైదరాబాద్ - 500004 (ల. ప్ర)

అనంతపురు మునిసిపాలిటి — టెండరు నోటీసు

ఈ క్రింది వివరించిన వానిని సప్లయి చేయుటకును, సప్లయి చేయువార్లమండియు, మరియు పేరుగల ఫరములనుండియు తేది 4—7—1974 సా. 4 గంటలవరకు సీలువేసిన టెండరు కోరబడుచున్నవి. ఈ టెండర్లు అదే దినమునాడు కమిషనరు లేక వారిచే వ్రమమైన ఏ అధికారముగల వ్యక్తిచేగాని అదే దినమున సా. 4—30 గంటలకు తెరువబడును. టెండరులో కూడా టెండరు డిపాజిట్ చెల్లించవలెను.

కమిషనరు & స్పెషల్ ఆఫీసరు, యే కారణములను తెలుపక యే టెండరునైనా లేక అన్ని టెండర్లనైనా నిరాకరించు అధికారమును రిజర్వు చేసికొనియున్నారు.

వివరము	టెండరు డిపాజిట్
1. 60. W 250 V Screcap బల్బులు	1500 నెం.
2. 2 అడు 20. W. ఫ్లోరొసెంట్ ట్యూబులు.	400 నెం.
3. 4 అడ. 40. W. ఫ్లోరొసెంట్ ట్యూబులు	100 నెం.
4. 125 W. M.V ల్యాంపుల	20 నెం.

రూ. 375/—

నమునికు:ఫిలిప్సు,క్రాంప్టన్, జి.ఇ.సి. లేక ఆర్స్‌రమ్ ఉత్పత్తుల నప్లయికి ప్రత్యేకత చూపబడును.

అనంతపూరు: మునిసిపాలిటీ అనంతపూరు. తేది 13—6—74.

వి. వి. రామచారావు, కమిషనర్ & స్పెషల్ ఆఫీసరు.

విబంధ దేశాల మధ్య సన్నిహిత సహకారం అత్యవసరం : బంగ్లా పార్లమెంటులో రాష్ట్రపతి గిరి ఉద్ఘాటన

ఢాకా, జూన్ 18 : విబంధ దేశాలమధ్య సన్నిహితర సహకారం వుంటే అది విదేశీ ఒత్తిడులను ప్రతిఘటించి ప్రకృతి సిద్ధమైన వనరులను తమ ప్రజల ప్రయోజనార్థం వినియోగించు కొనడానికి ఆ వనరులపై పూర్తి అదుపుకలిగి పుండగలుగుతాయని, భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు స్పష్టం చేశారు.

బంగ్లాదేశ్ పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ, అల్జీర్స్‌సభలోను, అణ్యరాజ్య సమితి సర్వప్రతినిధిసభ ప్రత్యేక సమావేశంలోను పేర్కొనబడి ఆ దేశాలదెసగా పురోగమించడం అవసరమని దృఢంగా విశ్వసిస్తున్నామని ఆయన అన్నారు.

ఇతరరంగాలలోవలెనే ప్రధానమైన సరళక్షేత్రలో బంగ్లాదేశ్‌తో సహకరించడానికి భారత్ సంతోషిస్తున్నదని, విజయావకాశాలను ఎంతగానో పెంచగలిగింది సహకారం కావడమేయిందుకు కారణమని రాష్ట్రపతి పేర్కొన్నారు.

దురదృష్టవశాత్తు కొన్ని శతాబ్దాలుగా సైనిక ప్రతాపాన్ని గొప్పతనంగా పరిగణించటం జరుగుతున్నదని కాని "మన ఉభయ దేశాల"లోను శాంతి,సౌహార్ద, కారుణ్యభావాలు గల మనిషికి అత్యున్నత గౌరవం లభించటం ఉభయదేశాలకు గర్వించదగిన అంశమని తాము భావిస్తున్నామని శ్రీ గిరి వివరించారు.

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యయోధులకు జోహార్లర్పిస్తూ, బంగ్లాదేశ్ పోరాటంలో పాటు పంచుకోగలగటం భారత్‌కు గర్వకారణమైన విషయమని రాష్ట్రపతి చెప్పారు.

భారత్, బంగ్లాదేశ్ స్నేహం లాంటిపూర్వకమైన పత్రాలు, లేదా ఒప్పందాలపై ఉన్నవి పనిచేయవని, ఆలోచనా సారిహిత్యం లేని ప్రజల జీవితాలను సంపన్నం చేయడానికి ఉభయదేశాలు అనుసరించే పద్ధతుల సారిహిత్యంపైన ఉన్నవని రాష్ట్రపతి చెబి రాత్రి బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ ముహమ్మదుల్లా, ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్‌కు వారి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో స్వాగతం పలుకుతూ చెప్పారు.

ఉభయ దేశాల స్నేహం వివిధ రంగాలలో నిర్దిష్ట రూపం ధరించడం గర్వకారణమైనదని, ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో తణుకు సమీపంలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని సందర్శించిన దృశ్యం.

'భారత్ అణువిజ్ఞానం' అభివృద్ధికే వినియోగం

రాంచి, జూన్ 18 : భారత దేశానికి విస్తరణ దోరణిలేదని, ఈ దేశం తన అణువిజ్ఞానాన్ని దేశాభివృద్ధికి వినియోగిస్తుందనీ రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ స్పష్టం చేశారు.

గార్డెన్ రీచ్‌వర్క్‌షాప్స్ నిర్మించిన తొలి మెరైన్‌డీసెల్ ఇంజన్‌కురక్షణమంత్రి నిన్న ప్రారంభోత్సవంచేస్తూ, భారతదేశం అణుశక్తి సాధనాన్ని అభివృద్ధిచేసినా, మెరైన్‌డీసెల్ ఇంజన్‌ను నిర్మించినా దేశాభివృద్ధికొరకు, సుస్థిర ప్రపంచ శాంతి సాధనకేనని అన్నారు.

పక్షంరోజుల్లో రైల్వే శాఖతో ఉద్యోగుల చర్చ

పూనా, జూన్ 18 : రైల్వే మంత్రిత్వ శాఖకు ఉద్యోగుల ప్రతినిధులకు బహుశ ఇంకో పక్షం రోజుల్లో చర్చలు ప్రారంభం కాగలవని రైల్వే ఉద్యోగ సంఘాల సమన్వయ సంఘం అధ్యక్షుడు శ్రీ ఫెర్నాండెజ్ నిన్న యిచ్చట అన్నారు.

నిన్న శ్రీ ఫెర్నాండెజ్ ఇక్కడకు రాగానే రైల్వే ఉద్యోగుల మూడు సమావేశాల్లో ప్రసంగించారు. రైల్వే ఉద్యోగులకు బోనస్, వేతనాల్లో సామ్యం గురించి యీనాటి జరిగే చర్చల్లో పరిశీలింపబడుతాయనిఆయనఅన్నారు

———:o:———

శ్రీకాళహస్తిలో 4 దుక్కుల వర్షం

శ్రీకాకుళం, జూన్ 18 : మొన్న రోజంతా ఇక్కడ తెరపిలేకుండా వర్షం కురిసింది.సుమారు 2 అంగుళాల (4 దుక్కుల)వర్షంపడి ఉంటుందని అంచనా.ఇంతపెద్దవర్షం కురియడం ఈ సంవత్సరానికి ఇదే మొదలు. పునాసవంటలు, వరిసైరు చేయడానికి ఈ వర్షం అనుకూలించింది. స్వ.వి.

యాదవీంద్రసింగ్‌కు పంజాబ్ ముఖ్యమంత్రి జోహార్లు

చండీఘర్, జూన్ 18: నెదర్లాండ్స్‌లో భారత రాయబారి లెఫ్టినెంట్‌జనరల్ యాదవీంద్రసింగ్ నిన్న దిల్లీలో మరణించుట పట్ల పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జైల్ సింగ్ "దిగ్భ్రాంతిని, దుఃఖాన్ని" వ్యక్తం చేశారు.

ఆయన పెప్సూరాజప్రముఖ్‌గా పుష్కరకాలం మంత్రిగా పని చేసి లవకాశం తమకు కలిగిందని ఆయన నిష్కల్మష హృదయుడు, ముక్కుసూటిగా పోయే వ్యక్తిగా ఆయన తమకు కనిపించారని ఆయనమృతి వ్యక్తిగతంగా తమకు లోటు అని శ్రీ జైల్‌సింగ్ పేర్కొన్నారు.

లెఫ్టినెంట్ జనరల్ యాదవీంద్రసింగ్ స్వాతంత్ర్యార్థం నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు మూసివేయబడ్డాయి. రాష్ట్ర మంత్రిమండలి సంతాప తీర్మానం ఆమోదించింది.

లెఫ్టినెంట్ జనరల్ సింగ్ మృత దేహాన్ని దిల్లీనుంచి భారత్‌కు తీసుకు రావడానికి ఆయన సన్నిహిత బంధువు ఒకరు తెలిపారు. పాటియాలాలో దహనసంస్కారం జరుగుతుందని, మృత దేహాన్నితీసుకు వచ్చే విమానం భారత్ చేరే సమయాన్ని బట్టిదహన సంస్కారం వేళ నిర్ణయమవుతుందని ఆ బంధువు అన్నారు.

——:o:——

మధురైలో అన్నా డి. ఎం. కె. ప్రదర్శన

మధురై, జూన్ 18: దినతంతి పత్రిక కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శనలు జరిపినందుకు అన్నా డి. ఎం. కె. కు చెందిన 16 మందిని పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

మధురైలో రెండు సినిమా హాలులలో అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ నటించిన సినిమాల ప్రదర్శనను నిలిపివేసిన దరిమిలా ప్రదర్శకులు యీ ప్రదర్శనలను జరిపారు.

తణుకులో శ్రీ శంభుప్రసాద్ వర్ధంతి

తణుకు, జూన్ 18: తణుకు పట్టణ పౌరుల సమితి యోగ వారి ఆధ్వర్యంలో శ్రీ శిజలెంక శంభుప్రసాద్ వర్ధంతి జరిగింది. శ్రీ పెయ్యేటి ప్రభాకరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ కె. ఎస్. పి. రావు, శ్రీ జి. బాలకృష్ణ మూర్తి, శ్రీ చల్లావరపింపారావు ప్రభృతులు శ్రీశంభుప్రసాద్ గుణవిశేషాలను ప్రస్తుతించి జోహారులు అర్పించారు.

శ్రీ పేరిపర్ల సుబ్బరాజు పందన సమర్పణ చేశారు.

భారత్-అమెరికా సహకార విస్తరణావకాశాలు: కౌల్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 18: అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ హెన్రీ కిసింగర్ భారత్‌లో జరపనున్న పర్యటనవల్ల వాణిజ్య, శాస్త్రీయ, సాంకేతిక, విద్యా రంగాల్లో భారత్—అమెరికాల మధ్య సహకారం విస్తరణకు, ఉపఖండంలో శాంతి, సుస్థిరత పెంపొందేచర్యను గైకొనబడడానికి వీలు కలగగలదన్న తన ప్రగాఢ విశ్వాసాన్ని అమెరికాలో భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్‌లో వ్యక్తం జేశారు.

శ్రీ కౌల్ నిన్న వాషింగ్టన్‌లో జాతీయ ప్రెస్‌క్లబ్ సమావేశంలో మాట్లాడారు.

డాక్టర్ కిసింగర్ పర్యటన వల్ల నిర్దిష్టమైన ఫలితాలు ఏమి సంభవించగలవని భావిస్తున్నారు అని ప్రశ్నించగా, శ్రీ కౌల్ సమాధానమిస్తూ, కిసింగర్ పర్యటన సందర్భంలో విద్య, సాంస్కృతిక రంగాల్లో సహకారానికి సంబంధించి భారత్ అమెరికాల మధ్య ఒప్పందం కుదరవచ్చునని సూచించారు.

ఆగస్టు నెలాఖరులో గాని, సెప్టెంబర్‌లో గాని భారత్ సందర్శించ గలనని కిసింగర్ తనకు చెప్పారని శ్రీ కౌల్ అన్నారు. ఆయన పర్యటనకు ఏమీ అవరోధం కలుగబోదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈ పర్యటనలవల్ల ఉభయ దేశాల మధ్య పరస్పర సమస్యలను గురించి చర్చించడానికి వీలవుతుందని, వివిధ రాజ్యాలకు చెందిన రాజకీయవేత్తలు కలుసుకుని పరస్పర సమస్యలను గురించి చర్చించడం ఎప్పుడూ మంచిదని ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్తంగాను, ప్రాంతీయంగాను భారత, అమెరికాల పాత్రను గురించి ఉభయ దేశాల ద్వైపాక్షిక శ్రేయస్సును గురించి తనకు, కిసింగర్‌కు మధ్య మంచి అవగాహన కలదని శ్రీ కౌల్ అన్నారు.

భారత్ తన ధనాన్ని సైనిక ప్రయోజనాలకు వినియోగిస్తున్నప్పుడు ఆ దేశానికి ఆర్థిక సహాయం ఎందుకు చేయాలని అడిగిన ప్రశ్నకు శ్రీ కౌల్‌సమాధానమిస్తూ, 'అద్దాల మేడలో నివశించే వారు రాళ్లు రువ్వరాదని అన్నారు. భారత్ తన జాతీయోత్పత్తిలో 3.5 శాతం మాత్రం రక్షణ ప్రయోజనాలకు వినియోగిస్తోందని, పాకిస్తాన్, రష్యా, అమెరికా, చైనాలు సహా వివిధ దేశాలు సైనికంగా పెట్టే ఖర్చుకన్నా ఇది చాలా తక్కువ అని ఆయన అన్నారు.

పరస్పర గౌరవం, శ్రేయస్సు ప్రాతిపదికపై మిత్రదేశాలనుంచి సహాయం పొందడం భారత్‌కు హర్షదాయకమని ఆయన అన్నారు. అమెరికాకు సంబంధించినంతవరకు దానికి భారత్‌కు మధ్య ముఖ్యమైన విబేదాలు ఏమీ లేవని ఆయన చెప్పారు.

విరాళాలు వసూలు చేసే విద్యాసంస్థలపై చర్య

విజయవాడ, జూన్ 18 : విద్యా సంస్థలలో ప్రవేశానికి సీట్లు ఇవ్వడానికి విద్యార్థులనుంచి విరాళాలు వసూలుచేసే పద్ధతి నిరోధించ దానికై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని, విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేడిక్కడ హెచ్చరించారు.

ఈ విరాళాలు వసూలు చేస్తున్నట్టు ఫిర్యాదులు వచ్చిన విద్యాసంస్థలపై తనిఖీ బృందాలద్వారా దర్యాప్తు చేయించడం, ఫిర్యాదులు ఋజువయిన సందర్భాలలో గ్రాంటులు రద్దుచేయటి చర్యలు గైకొనే విషయం పరిశీలించడం జరుగుతుందని మంత్రి చెప్పారు. ఈ విషయంలో ప్రజల సహకారాన్ని ఆయన కోరారు.

విద్యామంత్రి ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, జిల్లా విద్యా శాఖాధికారులకు సహాయంగా "అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లను" నియమించాలన్న ప్రతిపాదన ఇంకా పరిశీలన దశలో వున్నదని అన్నారు.

విద్యా సంస్థలలో తెలుగుతోపాటు బోధనా భాషగా ఇంగ్లీషును కూడా కొనసాగించాలన్న విషయాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, విద్యాసంస్థలలో అదనపు తరగతులు ఏర్పాటు చేయడం ద్వారా ఇంగ్లీషులో కూడా విద్యా బోధనకు సౌకర్యాలు కల్పించే విషయమై చర్యలు గైకొంటున్నట్టు తెలిపారు.

ఐ. టి. ఐ వంటి సాంకేతిక విద్యాసంస్థలలో పెయింటింగ్‌లో శిక్షణవంటి అదనపువృత్తి విద్యాబోధన తరగతులను ఏర్పాటు చేసే విషయం పరిశీలించగలమని కూడా ఆయన వెల్లడించారు.

తాను అయిదువేలకి అయిదులోజులలోను 21 జిల్లాలలోను పర్యటించి, 486 సభలలో పాల్గొని, 200 విద్యా సంస్థలను సందర్శించి పరిస్థితులను అవగాహన చేసుకొన్నానని విద్యా మంత్రి చెప్పారు. అయుక్తాల సభకంటట్ట, ముఖ్యమంత్రిగా శ్రీ వెంగళరావు నాయకత్వం పట్ల ప్రజలలో పూర్తి విశ్వాసం పున్నట్టు తాము కనుగొన్నామని ఆయన అన్నారు.

———:o:———

విజయవగరంలో బాలలు పాఠశాలలకు హాజరుకావి పరిస్థితి

విజయనగరం, జూన్ 18: విజయనగరంలో ప్రాథమిక పాఠశాలలు మేనాటి సెలవుల అనంతరం ప్రారంభించారు. అయితే చాలమంది బాలలు పాఠశాలలు హాజరు కానందు తేలుస్తున్నది. పిల్లలను పంపే తలిదండ్రులలో చాలమంది పేదలు కూలి పొందడు దుండగులు వారి ఇంటి నుండ గల మిషలు అపహరించడం పిల్లలు తలిదండ్రులు భయపడుతున్నారు. పిల్లలను బయటకు పంపడానికి తలిదండ్రులు యిష్టపడడం లేదు.

పోలీసులు చేసు బందోబస్తు చేసి దుండగుల కోసం గాలిస్తున్నారు. (స్వదే)

చైనా కనుగొన్న క్రికెట్

హాంకాంగ్, జూన్ 18 : హాంకాంగ్ సమీపాన సముద్ర గర్భంలోని సంపదలు బయటపడు, తీయడానికి ఉపయోగపడే కొత్తరకం క్రేన్‌ను చైనా నిర్మించింది. నీటిపైన తేలుతూపుడేదని బరువు 500 టన్నులు.

బొంబాయి, జూన్ 18 : దూసరా వచ్చే గడువుపెంచు బస్సు బ్యాపార్‌పై ప్రమాదానికి గురిలయింది. ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారు.

అధికోత్పత్తిపై ఢిల్లీలో చర్చలు : ముఖ్యమంత్రి ప్రతినిధిగా కృష్ణమూర్తినాయుడు హాజరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18: ఆంధ్రప్రదేశ్‌లో అధికోత్పత్తిని గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతినిధిగా కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌అలీ అహ్మద్‌తో రాష్ట్ర సీనియర్ నీటిపారుదల శాఖమంత్రి శ్రీ వానిశెట్టి కృష్ణమూర్తినాయుడు ఈనెల 20 వ తేదీన ఢిల్లీలో చర్చలు జరుపుతారు.

శ్రీ కృష్ణమూర్తినాయుడు రేపు ఇక్కడి నుండి ఢిల్లీకి వెళుతున్నారు. ఆయన వెంట రాష్ట్ర నీటిపారుదల శాఖ, విద్యుత్, ఆహార వ్యవసాయ తదితర శాఖల నుండి కొన్నింటి అధికారులు కూడా ఢిల్లీ వెళుతారు.

నిన్న నీటిపారుదల, విద్యుచ్ఛక్తి నిపుణుల బృందం, సహకార మిల్లుల్లో ఆహార, వ్యవసాయ శాఖలకు చెందిన అధికారులతో సమావేశమై పథకాలు, రాష్ట్ర నివేదిక తయారుచేసి సమర్పించి కేంద్ర ప్రభుత్వం కోరిన మేరకు ఆహార సమస్యలు పరిష్కరించడానికి ఆహార మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు ఢిల్లీలో ఆహార మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌తో సమావేశమై ఆహార సమస్యలు పరిష్కరించడానికి ఆయన సహకారం కోరనున్నారని తెలిసింది.

ఆహార మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు ఢిల్లీలో ప్రతిపక్షాలతో మాట్లాడుతూ ఆయన ప్రారంభించి ఎంతో పూర్తి కాకపోవడం వల్ల నిన్న నీటి పారుదల ఖర్చులు మొత్తం 16 కోట్ల రూపాయలు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసిందని, అందు గాను 137 యత్నిపాత నీటి పథకాలు అనుమతి నివ్వాలని కోరుతున్నామని చెప్పారు. గరిష్ట పంటలు 280 వేల టన్నుల ఎరువులు, కాని పంటలు 188 వేల టన్నుల ఎరువులు కావాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అయితే ఆహార పంటలు పండించాలని 124 వేల టన్నుల ఎరువులు కేటాయించిందని, మొత్తం అవసరాలను తీర్చేస్థితిలో లేదని, అయినా పేర్కొన్నారు.

ఆచార్య వినోబాభావే ప్రభుత్వానికిహంగుదారు: లిమాయే విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 18: ఆచార్య వినోబాభావే ప్రభుత్వ వ్యవస్థకు హంగుదారులంటివారని సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయే నిన్న ఆరోపించారు.

ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ ఢిల్లీలో అంతర్యుద్ధం ప్రారంభించి ఉద్యమం ప్రభుత్వాన్ని నడవనిస్తే, ఆచార్య వినోబా వ్యవస్థా ప్రభుత్వానికి హంగుదారుగానే వ్యవహరిస్తున్నారు కాబట్టి ఈ ఉద్యమాన్ని అంగీకరించలేదని వివరించారు.

బాణసంచా ప్రేలి 15 మంది మృతి

న్యూఢిల్లీ, జూన్ 18: లాహోర్‌లోని నూరాబేటు వద్ద జరిగిన బాణసంచా గుట్టప్రేలి పేలుడు 15 మంది చనిపోయారని. మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారని పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసింది. ఈ పేలుడువల్ల ఊళ్లలో చెట్టుపైన రెండుగుడిసెలు కట్టింది.

కాకినాడ మునిసిపాలిటి

టెండరు నోటీసు నెం. 3/74-75 తేది 14-6-74

ఈ క్రింది వానిని సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లను కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు వారిచే లేక వారి ప్రతినిధిచే తేది 2—7—74 సా. 3 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు సా. 3—30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూళ్లు, సీలువేసిన కవరు పైన తెలిపిన ఖరీదు మునిసిపల్ ట్రెజరీలో లాభముగా లేక మునిసిపల్ అకౌంటరు ద్వారా 2.7.74 సా. 12 గంటల వరకు చెల్లించి, రాకినాడ మునిసిపల్ ఇంజినీర్ వారి నుండి ఫారములు పొందవచ్చును. ప్రతి అంశమును కెటరుగా తెలిపిన ధరావతు మొత్తముతో 2—7—74 తేది మధ్యాహ్నం 2 గంటలలోగా లాభముగా లేక మునిసిపల్ అకౌంటరు ద్వారా చెల్లించవలెను. డిపాండ్ డ్రాఫ్టులు తీసుకొనబడును. దాని చెక్కులు ఆమోదించరు. ధరావతు చెల్లించనచో టెండర్లు ఆమోదించబడవు. ఏ కారణము చెప్పక సమయము లేకుండా ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లను అంగీకరించుటకు లేక నిరాకరించుటకు, హక్కు కమిషనర్ లేదా కాంట్రాక్టు కమిటి కలిగి ఉన్నది.

వ.నెం.	పని పేరు	షెడ్యూలు ఖరీదు	ధరావతు మొత్తం
1.	1974—75 సంవత్సరమునకు 33 శాతం క్లోరిన్ కంటెంటు గల స్టేబుల్ బ్లీచింగ్ పౌడరును సప్లయి చేసి డెలివరి యిచ్చుట ఎంపి జి. వి. టిబ్బులలోగాని లేక స్టాండర్డు ప్యాకింగ్‌లో గాని సరఫరా చేయవలెను. (బ.సి.బి. అప్రూవ్డ్)	రూ. 5—15	రూ. 215
2.	1974—75 సంవత్సరమునకు ఎ. ఎస్. ఎస్. నెం. 1962కు అనుగుణంగా ఫెరిక్ ఆలం"17/18 నెలెడ్ స్టాబ్బరూపంలో సరఫరా చేసి డెలివరి యిచ్చుట.	15—45	893

(సం) ఎం. ఎస్. వరప్రసాదరావు,
కమీషనరు & స్పెషల్ ఆఫీసర్.

శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం

భద్రాచలం, ఖమ్మంజిల్లా

వేలం ప్రకటన R c. No. D.1 /938/74 dt. 14—6—74.

ఖమ్మంజిల్లా, భద్రాచలం తాలూకా భద్రాచలం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానం యొక్క ట్రాన్సుపోర్టు విభాగంలో పాత బస్సులను (కండిషనులో లేనివి) 2—7—74 తేదీన సాయంత్రం 4 గం.కు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే దేవస్థానం తోటలోని శ్రీనివాసరావు సదనము వద్ద బహిరంగ వేలములో విక్రయించబడును. పాటలో పాల్గొనదలచినవారు రు. 1000 ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవచ్చునని యిందుమూలముగా తెలియజేయడమైనది. మిగతా షరతులు పాట కాలములో తెలియపరచబడును. పాటదారు పాట అనంతరము పాట మొత్తంలో 1/4వ వంతు డిపాజిటు కాక చెల్లించవలెను.

వ.నెం.	పాట తేది	S.C	బస్సు నెం.	మోడలు
1.	2—7—74	38 In all +13 standing	APV 3196	1961 W.B 190"
2.	2—7—74	34 In all	APV3065.	1961 W. B 165"

మరియు ఈ క్రింద కనుపరచిన ఎలక్ట్రికల్ డెకొరేషన్ బల్బులకు కొటేషనులు కోరబడుచున్నవి. కొటేషనులు 2—7—74 తేది ఉదయం 11 గంటలకు లోపుగా రు. 200 ల డిపాజిటుతో అంద

ఏ. పి. స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

Proceedings No. CEC/SE/D&P/E2/A3/F20—BT (1) / 608/74 Dt, 12—6—74

లోయర్ సీలేరు ప్రాజెక్టుకు సంబంధించిన ఈ క్రింద తెలిపిన పనికి రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు ఘూపరింటెండింగ్ ఇంజనీర్, డిజైన్స్ అండ్ ప్లానింగ్, విద్యుత్ సౌధ, హైదరాబాద్—500049, ఆంధ్రప్రదేశ్ వారికి 20—7—1974 మ. 2 గంటల వరకు చేరునట్లు కోరబడుచున్నవి.

పని పేరు	పని మొత్తము విలువ	ధరావతు 2½% పంతున	అమ్మకం వున్నతో టెండరు పత్రాలు కాంట్రాక్టు టెండ్యూలు కాలపరిమితి	కాంట్రాక్టు విధానము
అలిమేరువాగు పిక్‌అప్ డాము బ్లాకులు 1—ఏ నుండి 9 వరకు నిర్మించుట.	రు. 35.23 లక్షలు	రు. 88,100	రు. 61—80	8 నెలలు ఎల్. ఎస్.

టెండర్లు 20—7—1974 తేదిన సా. 3 గంటలకు పాజైన టెండర్లు లేక వారి అనుమతిపొందిన ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

ఆసక్తిగల టెండర్లు టెండరు స్పెసిఫికేషనులను వ్రాతపూర్వకమైన దరఖాస్తుపెట్టుకొని చీఫ్ ఇంజినీర్ (సివిల్) ఎలెక్ట్రిసిటిబోర్డు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్ 500049వారి ఆఫీసునుండి తేది 1—7—1974 నుండి 12—7—1974 వరకు అన్ని పనిరోజులలోనూ పొందవచ్చును. టెండరు సెడ్యూలు ఖరీదును డిమాండు డ్రాఫ్టురూపంలో సే ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటిబోర్డు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—500049 వారిపేర్న తీసుకొని దరఖాస్తుకు జతపర్చి ఈ ఆఫీసులో దాఖలు పర్చవలెను. ఇతర విధములైనవెల్లించులుగాని లేక ఏ యితర అధికారిపేర్న వున్న డిమాండుడ్రాఫ్టుగాని (సే ఆఫీసర్, ఏపిఎస్ఇ బోర్డువారి పేర్న తప్ప) అంగీకరించబడవు.

టెండరు సెడ్యూళ్లను స్వయంగా తీసుకొనవలెను. లేదా తమ గుర్తింపబడిన ఏజంట్లు ద్వారా పొందవలెను. టెండరు సెడ్యూళ్లు సాధారణంగా పోస్టులో పంపబడవు. కాని టెండర్లు తమ దరఖాస్తులలో ప్రత్యేకంగా కోరినమీదట, పెట్టు 1కి రు 5—00 పంతున అదనంగా టెండరుసెడ్యూళ్లు ఖరీదుతోబాటు చెల్లించినపుడు పోస్టులో పంపబడును. పోస్టులో టెండరు సెడ్యూళ్లు పంపినపుడు అవి టెండరర్లకు చేరకపోయినను లేక ఆలస్యంగా చేరినను ఏ. పి. ఎస్.ఇ. బోర్డుకు బాధ్యత ఉండదు.

టెండరుసెడ్యూలు, స్పెసిఫికేషన్ల ఖరీదు చెల్లించిన తర్వాత, ఎట్టిపరిస్థితిలోనూ వాపసు యివ్వబడదు.

ధరావతును ఈ క్రింది ఏ యొక పద్ధతిలోనైనను చెల్లించవచ్చును.

1. పూర్తి మొత్తమును డిమాండుడ్రాఫ్టు రూపములోనూ (లేక)
2. రు. 5000 (అదు వేల రూపాయలు మాత్రం) డిమాండు డ్రాఫ్టురూపంలోనూ మిగత మొత్తం బోర్డుయొక్క నిర్ణీతపారములో గల బ్యాంకుగ్యారంటి రూపములోనూ (లేక)
3. రు. 25000లు (ఇరవైయైదువేలు రూపాయలు మాత్రం) ఏపిఎస్‌ఇ బోర్డు వద్ద శాశ్వత డిపాజిటుగా ధరావతు చెల్లించవలెను. అట్టి టెండరర్లు తమ టెండర్లు దాఖలు చేయునపుడు ప్రతియొక టెండరుకు వేర్వేరుగా ధరావతు చెల్లించనవసరం లేకుండా అనుమతించబడును.

కారణము చూపనవసరం లేకుండా ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు లేక టెండరు ప్రమాణమును విభజించుటకు చీఫ్‌ఇంజినీర్ (సివిల్) వారు హక్కు కలిగియున్నారు.

కావలసిన యితర సమాచారమును చీఫ్ ఇంజినీర్ (సివిల్) ఎలెక్ట్రిసిటిబోర్డు, విద్యుత్ సౌధ, హైదరాబాద్—500049 (ఆం.ప్ర) వారి ఆఫీసునుండి పొందవచ్చును.

Telephone : 33505
Telegrams: 'HYDRAULICS'
HYDERABAD

సి. రామచంద్రరావు,
చీఫ్ ఇంజినీర్ (సివిల్) ఏ.పి.ఎస్.ఇ.బోర్డు
విద్యుత్ సౌధ, హైదరాబాద్—500049

నెల్లూరు ప్రాంత వాసులకు !

ఈ అధిక భరణ రోజులలో మహదవకాశం!

లేటెస్ట్ డిజైన్స్ – లేటెస్ట్ వెరైటీస్

21-6-74నుండి ప్రారంభం

ధన్‌రూప్స్

గాఫ్‌తగ్గింపుధరల అమ్మకం

జీరలు, షర్టింగులు, మరియుసూటింగులు

SAVE 25% AND MORE

నెల్లూరు, టి. వి. యస్.

కళ్యాణసదన్ (ట్రంక్‌రోడ్‌లో

ఫోన్ : 1172

మూలశంకకు

త్వరగా నమ్మకమైన

హెడన్‌సా

విరేపనముతో చికిత్సను పొందండి

– శస్త్రచికిత్స అవసరములేదు!

Bensons-2141-TEL

గఫూర్ విధానానికి కేంద్ర నాయకుల పూర్తి మద్దతు

న్యూఢిల్లీ, జూన్ 18: ప్రతిపక్షాల నవాల్‌ను ఎదుర్కొనడంలో బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ అనుసరిస్తున్న విధానానికి కేంద్రం పూర్తం వ్యక్తంచేసి, ఈ విషయంలో రాష్ట్రం కోరే సహాయం ఏదైనా చేయగలమని వాగ్దానం చేసింది. ఈ హామీలో శ్రీ గఫూర్ నిన్న ఇక్కడనుంచి పాట్నాకు బయలుదేరివెళ్లారు.

శాసనసభను రద్దుచేయాలని కోరుతూ శ్రీ జయప్రకాశ్ నాయకత్వాన ఆందోళన జరుగుతున్న తీరును కేంద్ర నాయకులకు శ్రీ గఫూర్ వివరించారు. ఈ ఆందోళనను విద్యార్థులు, శాసనసభ్యులు మొదలైన వారి నుంచి అనుకున్న మద్దతు రాలేదని, ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల ఈ ఆందోళన—అనుకోకుండా ఏదయినా సంభవిస్తే తప్ప — భగ్నం కాకతప్పదని శ్రీ గఫూర్ అంచా.

కాంగ్రెస్ శాసనసభాపార్టీ వ్యవహారాలలో క్రిందటి నెలలో ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు తగిన సమయంలో జోక్యం చేసికొనడంవల్ల పార్టీలో విబేదాలు ప్రస్తుతానికయినా పోయి ఐకమత్యంతో వ్యవహరిస్తాం దని శ్రీ గఫూర్‌తోపాటు కేంద్ర నాయకులు కూడా భావిస్తున్నారు. బీహార్ కాంగ్రెస్‌లో ఒక పెద్ద చీలిక రావడంవల్లనే ప్రతిపక్షాలు ఆ రాష్ట్రాన్ని ఎన్నుకున్నాయని ఇక్కడి సీనియర్ కాంగ్రెస్ నాయకుల భావం. ప్రతిపక్షం నైరాస్యంతో ఏమి చేసేది తెలియడం లేదు. శ్రీ జయప్రకాష్ విజ్ఞప్తిపై 26గురు శాసన సభ్యులుమాత్రం తమపదవులకు రాజీనామా చేశారు. ఈ విజ్ఞప్తిని అమలు చేయడంలో పూర్తిమద్దతు ఇవ్వగలమని ప్రతిపక్షాలు హామీఇచ్చాయి. కానీ వాటిలోనే కొన్నిటిలో జనసంఘ్, ఎస్. ఎస్. పి. లలో చీలికలు వచ్చాయి. సంస్థాకాంగ్రెస్ పరిస్థితి కూడా ఇలాగేఉంది. పార్టీసభ్యులు రాజీనామా ఇచ్చే విషయాన్ని కలకత్తా ఎ. ఐ. సి. సి. వరకు వాయిదావేశారు. పైగా ఆదేశాన్ని అమలు చేయడానికి శ్రీ మొరార్జీని పాట్నా పంపుతున్నారు. పార్టీలో చీలికలు ఉండడం వల్లనే ఇలా జరుగుతోందని తెలుస్తున్నది. పైగా కొంతమంది సంస్థా కాంగ్రెసు ప్రముఖులు అధికార కాంగ్రెసులో చేరడానికి అవకాశంకోసం చూస్తున్నట్లు కూడా తెలిసింది.

తమ శాసన సభ్యత్వాలకు రాజీనామా ఇవ్వబోమని పలువురు ప్రతిపక్ష శాసన సభ్యులు కేంద్రానికి మాట ఇచ్చినట్లు కూడా తెలుస్తోంది.

ఆందోళనని రూపం దాల్చినా శాసనసభరద్దు చేయాలన్న కోర్కెను ప్రతిపక్షాలు విడనాడ వంతకాలం— కేంద్రం ఎలాంటి రాజకీయంగీకరించబోదని విశ్వసనీయంగా తెలుస్తోంది. బీహార్‌లో పరిస్థితిని శాంతభద్రత విషయంగానేగాక రాజకీయంగా కూడా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారు.

ఈ చర్యలతోపాటు అభివృద్ధి చర్యలను కూడా తీసుకోవాలని శ్రీ గఫూర్‌కు కేంద్రం సలహా ఇచ్చింది. ఆత్యవసర పదార్థాలు వంటి ప్రజల వ్యాయమైన అవసరాలను తీర్చాలని కూడా సూచించింది. ఆహారధాన్యాలు, కిరోసిన్, ఎరువులు మొదలైన ఆత్యవసర పదార్థాలను బీహార్‌కు త్వరితగతిని సంపడానికి కేంద్రం ఏర్పాట్లు కూడా చేసింది.

శ్రీ గఫూర్ గతంలో మాదిరిగా ఇప్పుడు విభిన్న వర్గాల నాయకుల చేతులలో కీలుబొమ్మగా లేరనీ, ఆయన తన స్థానాన్ని నిలదొక్కుకున్నారనీ ఇక్కడివారు గుర్తించారు.

—:o:—

అబ్దుల్లాతో చర్చలపై ప్రధాని వ్యాఖ్య: జనసంఘ్ విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 18: జమ్ము కాశ్మీరుకు యివ్వదగు స్వపరిపాలన స్థాయిగురించితాము షేక్ అబ్దుల్లాతోచర్చలు జరిపినట్లు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన వ్యాఖ్యను జనసంఘం నిన్న విమర్శించింది.

ఏదో కారణం చెప్పి ఎవరూ కాలచక్రాన్ని వెనుకకు తిప్పటానికి చేసే ప్రయత్నాన్ని జనసంఘ గట్టిగా ప్రతిఘటిస్తుంది. అని జనసంఘ జారీ చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కాశ్మీరు విషయంలో ఎవ్వడో నిర్లిప్తత వైఖరి అంశాన్ని ప్రధాని తిరుగదోడటం పట్ల నిన్న యిచ్చట సమావేశం జరిపిన జనసంఘ కార్యవర్గం ఆశ్చర్యం వెలిబుచ్చారు.

— —o:o— —

ఆఫ్ఘనిస్థాన్‌కు భారత్ సహాయంపై చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 18: 1974 వ సంవత్సరంనుండి 1978 వరకు ఆఫ్ఘనిస్థాన్‌కు భారత్ అందజేయగల సహాయం గురించి భారత్ ఆఫ్ఘన్ సంయుక్త సంఘం మూడవ సమావేశంలో పరిశీలిస్తారు. సంయుక్త సంఘం సమావేశం ఢిల్లీలో జూన్ 20 నుండి 22 వరకు జరుగుతుంది.

ఆఫ్ఘనిస్థాన్ ప్రతినిధి వర్గానికి ఆ దేశపు గనుల శాఖ మంత్రి అబ్దుల్‌గయూమ్ నాయకత్వం వహిస్తారు. భారత ప్రతినిధి వర్గానికి వ్యవసాయమంత్రి శ్రీ జగజీవన్‌సింగ్ నాయకత్వం వహిస్తారు.

గుజరాత్‌లో కొత్త పార్టీ: కాంగ్రెసు నాయకుని వ్యాఖ్య

భావనగర్, జూన్ 18: గుజరాత్‌మాజీ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ నాయకత్వాన కొత్తగా ఏర్పాటైన రైతుల పార్టీ పాత స్వతంత్ర పార్టీకి నకలు అని గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలు చూచేందుకు ఇటీవల నియమించబడిన ఆడ్‌హాక్ సంఘం సభ్యుడు శ్రీ ప్రతాప్‌షా నిన్న రాజకోటలో వ్యాఖ్యానించారు.

ఆ పార్టీ సంపన్నులైన భూస్వాములు, ధనవంతుల ప్రయోజనాలను మాత్రమే పరిరక్షిస్తుందని ఆయన అన్నారు.

ఆ రాష్ట్రంలో వర్గ సంఘర్షణను సృష్టించడమే గాక, గ్రామీణులకు, పట్టణ వాసులకు మధ్య ఉద్రిక్తతకు దారి తీస్తుందని కూడా శ్రీ షా తెల్పారు.

బెంగుళూరు, జూన్ 18: కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్స్ కేంద్ర మంత్రులతో చర్చలకు ఢిల్లీ వెళ్లారు.

GUARANTEED ELECTRICAL SWITCHES

ANCHOR



ఆంధ్రప్రదేశ్, వెల్లూరు మరియు మద్రాసు ప్రజల విలువు నమువరించి రాక !

కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ

వైద్య వాచస్పతిని

ఈ క్రింది కేంద్రములలో సంప్రదించండి.

అనంతపూరు: జూన్ 19: ఉ. 7.30 నుండి సా. 5 గం. హోటల్ ఆరామ్, బోర్డింగ్‌అండ్ లాడ్జింగ్, స్యూటవున్, ఫోన్ : 218.

కర్నూలు: జూన్ 20: ఉ. 7.30 నుండి సా. 6 గం. ఉడ్‌లాండ్స్ హోటల్, ఫోన్ 20

నంద్యాల: జూన్ 21 . ఉ. 7.30 నుండి సా. 6 గం. హోటల్ శోభా. ఫోన్: 210 .

కడప: జూన్ 22:ఉ.7.30నుండిసా.5గం.హోటల్ ప్రతాప్, రైల్వేస్టేషన్‌రోడ్ ఫోన్: 711

చిత్తూరు: జూన్ 23 : ఉ. 7.30 నుండి సా. 6 గం. ఎం. ఎస్. ఆర్. లాడ్జి హైరోడ్, ఫోన్ : 492.

వేలూరు: జూన్ 24 : ఉ.7.30 నుండి సా. 5. మణిస్‌మాన్షన్, గాంధిరోడ్,ఫోన్:1103.

మద్రాసు: జూన్ 25 & 26. ఉ. 7.30 నుండి మ 1 గం. సా. 4 గం. నుండి రాత్రి 7.30గం.ఉడ్‌లాండ్స్‌హోటల్,ఎడ్వర్డ్‌ఎలియట్స్‌రోడ్,మైలాపూరు,ఫోన్:83111.

ప్రతి నిముషము ఆలస్యంగాకుండా వీరు విమానంలో ప్రయాణం చేయుదురు.

పై కార్యక్రమాన్ని గుర్తించుకొని, వీరి నిపుణతగల వైద్య సలహా పొందండి.

★ గుండె జబ్బులు * భగందరము * కీళ్లవాతము * నరముల దౌర్బల్యము
★ మూర్ఛ * ఉబ్బసము * జీర్ణాశయవ్యాధులు * చక్కెరవ్యాధి * మూలవ్యాధులు
విషరక్తములు *చర్మవ్యాధులు *తుంటి నొప్పులు ఇతరదీర్ఘవ్యాధులకు సంప్రదించండి.

KALPA PHARMACY,
Navratna Chowk, Jullundur city, (Punjab)

KP 12. C

అనురాగచిత్ర

శ్రీ బాలాజీ-చిత్రవారి **ఖైదీబాబాయ్**
125 రోజుల ఆనందోత్సవమభ్యుదయ సందర్భంలో
మాదర్శకుడు శ్రీ **టి.కృష్ణ** గారికి,
ఆంధ్రుల అభిమాన అందాల నటుడు
శ్రీ **శోభన్‌బాబు** గారికి అఖిలాంధ్ర ప్రేక్షక
మహాశయుల అభిమానాన్ని చూరగొన్న
కుమారి **వాణిశ్రీ** గారికి
మా హృదయపూర్వకశుభాభినందనలు

నిర్మాత జీవనం.

మా **ఖైదీబాబాయ్** రాష్ట్రపతిమన్ననలను పొంది, అశేష ఆంధ్ర ప్రజానీకాన్ని ఉర్రూతలూగించి, అన్నిపత్రికల ప్రశంసలూ పొంది
ఈనాడు సగర్వంగా **125** రోజుల పండుగ చేసుకుంటున్నాడు. ఈ విజయానికి కారకులైన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు!

125 రోజులు
వెంకటేశ్వర (ఎం)... హైదరాబాద్
శ్రీమల్లికార్జున... విజయవాడ

100 రోజులు
రాజరాజేశ్వరి... కరీంనగర్
రాజకుమారి... విజయవాడ
కృష్ణమహల్... గుంటూరు
మహాలక్ష్మి టాకీస్... వైజాగ్